Published from Vijayawada RNI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

కావలెను

ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఉమ్మడి 13 జిల్లాలలో 5 జిల్లాలకు RNI అనుమతి కలిగి ప్రతిరోజు ప్రింటింగ్ అవుతున్న ప్రజాభూమి దినపత్రికకు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి , ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, కర్నూలు జిల్లాలకు బ్యూరో ఇంచార్జ్ లు కావలెను. ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించండి

చీఫ్ ఎడిటర్

95021 16677

విజయవాడ Vijayawada | సంపుటి:14 Vol.No.14 | సంచిక:89 Issue No.89 | మంగళవారం Tuesday | ఆగష్టు 12, 2025 12 August 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor: Ankireddypalle Ramamohan Reddy | పేజీలు :8 Pages 8 | వెల: 3 రూ Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

## ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం మార్గదర్శకాలు విడుదల

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకంపై ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. 'స్త్రీ శక్తి' పేరిట ఈ నెల 15 నుంచి మహిళలకు ఉచిత



బస్సు ప్రయాణం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. 5 కేటగిరీ బస్సుల్లో ఈ పథకం అందించబోతున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. పల్లె వెలుగు, ఆల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు తగిన గుర్తింపు కార్డు చూపించి బస్సులో ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. అలానే చార్జీపై ప్రభుత్వం ఇస్తోన్న రాయితీ మొత్తాన్ని తెలుపుతూ జీరో ఫేర్ టికెట్ జారీ చేయాలని ఆదేశాల్లో తెలిపింది. తిరుమల-తిరుపతి మధ్య తిరిగే సప్తగిరి బస్సుల్లో ఈ పథకం వర్తించదు.

నాన్ స్టాప్, ఇతర రాష్ట్రాల మధ్య తిరిగే అంతర్రాష్ట్ర బస్సు సర్వీసుల్లో కూడా ఉచిత ప్రయాణం వర్తించదు. సప్తగిరి ఎక్స్ ప్రెస్, ఆల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్, ఏసీ బస్సులకు ఈ పథకం వర్తించదు. బస్సుల్లో రద్దీ పెరగనున్న దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. అన్ని బస్సుల్లో సీసీ కెమెరాలు, కండక్టర్లకు బాడీ ఓర్న్ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపింది. బస్సుల్లో రద్దీగా ఉన్నప్పుడు కొందరు ప్రయాణికులు ఉద్దేశపూర్వకంగా గొడవ పడినా, అమర్యాదకరంగా ప్రవర్తించినా రికార్డు చేయనున్నారు. ఏదేని ఘటనలు జరిగినా వీడియోను సమగ్రంగా విశ్లేషించి బాధ్యులపై చర్యలు తీసుకునేందుకు వీలుగా సరికొత్త వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది.

మిగతా 2లో

# శభాష్ మురళీ గౌడ్..!





మీ సచ్చీలతకి సెల్యూట్ కొట్టాల్సిందే..
అక్రమ కట్టడాలు కడితే సహించేది లేదా...
ఇంచార్జ్ బిల్డింగ్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ పక్కాగా ప్లాన్ లిస్తున్నాడా...
ఆహా మీ చర్యలు చూస్తుంటే సిగ్గేస్తోంది గా ..
మీ చర్యలు ఇలాంటి వాటి మీద కాదు ..
కోట్ల రూపాయలు ఎగ్గొట్టే కట్టడాలవైపు వెళ్ళాలి గా..
చిన్న చితక వాటిపై అధికారం చూపితే
ఏమి లాభం ..
భారీ తిమింగలాలు జోలికి వెల్లడానికి భయమా...లేక..
భారీగా ముడుపుల అందుతున్నాయా...
మీ అధికారం అక్కడ చూపడానికి పనికి రావడం లేదా...
వాటిని టచ్ చేస్తే మీ సీటుకే ఎసరు ఉంటుందా...
అవినీతికి కూడా హద్దులుండాలి గా ఓ ప్రదీప్, మురళి గౌడ్ గారు..



సర్కిల్ -1లో ఎన్ని చిత్రాలో ఉన్నాయి గా...
ఆ చిత్ర విచిత్రాలు మన కళ్ళకి కనపడటం లేదా...
లేక మన కళ్ళకు నోట్ల కట్టలు అడ్డుపడుతు తున్నాయా..
మీపై ఫిర్యాదులు చూస్తే మతిపోతుందే..
సిటీ ప్లానర్ కూడా ఈ చరిత్ర చదవలేక పోతున్నాడే..
కమిషనర్ కళ్ళకు గంతలు కడుతున్నారే ...
హైకోర్టు తీర్పు వస్తే కానీ మీ అవినీతి కి లెక్క సరిపోతుందను కుంటా..
కట్టడం.. కట్టడం వెనుక ఉన్న కథేమిటో...
పత్రికలు ఘోషిస్తున్నా...పట్టక పోయే...
ఇంకెన్నాళ్లీ పాపా కాలం...
ఈ పురపాలక శాఖ ప్రక్షాళన జరిగేదెన్నడు...

(రామమోహన్ రెడ్డి)





అవినీతి అంటే వ్యక్తిగత ప్రయోజనం కోసం అధికారిక పదవిని, హోదాను లేదా అధికారిక హక్కులను దుర్వినియోగం చేయడం. ఇది లంచం, మోసం, అధికార దుర్వినియోగం, దోపిడీ, మరియు వ్యక్తిగత లాభాల కోసం ప్రభుత్వ నియమాలను ఉల్లంఘించడం వంటి అనేక రూపాలలో ఉంటుంది. అవినీతి ప్రజాస్వామ్యాన్ని, ఆర్థికాభివృద్ధిని దెబ్బతీస్తుంది, అలాగే సామాజిక విభజన, పేదరికం వంటి సమస్యలను మరింత పెంచుతుంది. అవినీతిలో ప్రధానంగా ఒక వ్యక్తి లేదా సమూహం తమ వ్యక్తిగత లాభం కోసం అధికారిక హోదాను లేదా పదవిని ఉపయోగిస్తారు. నిజాయితీ లేని చర్యలు:నిజాయితీ లేకపోవడం అవినీతిలో ఒక ముఖ్యమైన అంశం.

మిగతా 2లో




## రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: మంత్రి దుర్గేష్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-



సచివాలయంలో సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్‌తో సినీ నిర్మాతలు సమావేశమయ్యారు. ఏపీలో సినిమా పరిశ్రమ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అదేవిధంగా టాలీవుడ్ లో తాజా పరిణామాలను వారు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా వారు వినతిపత్రం ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో టీజీ విశ్వప్రసాద్, నాగవంశీ, బీవీఎస్ఎన్ ప్రసాద్, రవిశంకర్ యలమంచిలి, డీవీవీ దానయ్య, బన్నీ వాసు తదితరులున్నారు. ఈ భేటీలో చర్చించిన అంశాలను దుర్గేష్, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సినీ పరిశ్రమ అభివృద్ధిపై సినీ నిర్మాతలు చర్చించారని సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

మిగతా 2లో



## ఎపిలో 3 రోజులు భారీ వర్షాలు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ప్రస్తుతం దక్షిణ కోస్తాంధ్రపై ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఈ కారణంగా సోమవారం, మంగళవారం రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో పిడుగులతో పాటు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, పాత హోర్డింగ్స్, విద్యుత్ స్తంభాల దగ్గర ప్రజలెవ్వరూ నిలబడకూడదని ప్రజలకు సూచించారు. పిడుగులు పడే ప్రమాదం ఉన్న కారణంగా రైతులు పొలాల్లో పనులు చేసే సమయంలో, పశువులను మేపే వేళలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. తాజా వాతావరణ అంచనాల ప్రకారం ... బుధవారం నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో బుధ, గురువారాల్లో దక్షిణ కోస్తాంధ్రలో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు సూచించింది. అల్పపీడనం బలపడితే గాలుల వేగం పెరిగి, సముద్రం ఆందోళనకర స్థితిలోకి మారవచ్చని హెచ్చరిక జారీ చేసింది.

మిగతా 2లో

## మోదీ ఓట్ల దొంగ కాబట్టే మౌనంగా ఉన్నారు: షర్మిల

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-



బీజేపీ, ఈసీకి వ్యతిరేకంగా 'ఓట్ చోర్ క్యాంపెయిన్'ను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఏపీలో సైతం ఈ కార్యక్రమాన్ని ప్రతి గడపకు చేరుస్తామని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తెలిపారు. ఓట్ల దొంగ మోదీ తీరును, బీజేపీ కోసం అధికార దుర్వినియోగం చేసిన ఎన్నికల కమిషన్ వైఖరిని ఎండగడతామని చెప్పారు. ప్రజాస్వామ్యమే ఈసీకి ముఖ్యమని భావిస్తే... రాహుల్ గాంధీ లేవనెత్తిన సందేహాలకు బదులివ్వాలని డిమాండ్ చేశారు. నకిలీ ఓటర్ల జాబితా ఎందుకు తారుమారయిందని షర్మిల ప్రశ్నించారు. డిజిటల్ ఓటర్ జాబితాను ఎందుకు ఇవ్వడం లేదని మండిపడ్డారు.

ప్రతిపక్ష నేతలను ఎందుకు బెదిరిస్తున్నారని ప్రశ్నించారు.

బీజేపీకి ఎన్నికల సంఘం ఏజెంట్ గా మారిందా? అని నిలదీశారు. దొడ్డిదారిలో గెలుపు కోసం ఎన్నికల కమిషన్ నే బీజేపీ కలుషితం చేసిందని షర్మిల మండిపడ్డారు. స్వతంత్ర వ్యవస్థ అయిన ఈసీ బీజేపీ చేతిలో కీలుబొమ్మగా మారిందని, ఆర్ఎస్ఎస్ లాంటి అనుబంధ సంస్థల జాబితాలో చేరిందని విమర్శించారు. మోదీ ఓట్ల దొంగ కాబట్టే మౌనంగా ఉంటున్నారని అన్నారు.

## రాజ్యాంగాన్ని రక్షించేందుకు పోరాడతాం : రాహుల్‌గాంధీ




న్యూఢిల్లీ : బీహార్‌లో జరిగే ఎస్ఐఆర్ ప్రక్రియకు, 2024 లోక్‌సభ ఎన్నికల్లో జరిగిన అవకతవలకు వ్యతిరేకంగా ఇండియా బ్లాక్ పార్టీల ఎంపీలు నేడు పార్లమెంటు నుంచి ఎన్నికల సంఘం ప్రధాన కార్యాల యం వరకు మార్చ్ నిర్వహించేందుకు ప్రయత్నించారు. అయితే ఈ మార్చ్‌ను నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించింది. మార్చ్ జరిగే ప్రాంతంలో భారీగా పోలీసుల్ని మోహరించింది. దీంతో మార్చ్ ప్రారంభం అయి కాగానే.. నిరసన చేసే ఎంపీలను కాంగ్రెస్ నేత రాహుల్, శివసేన ఎంపీ సంజరు రౌత్, టిఎంసి ఎంపి సగారికాతోపాటు పలువురి ఎంపీలను పోలీసులు అరెస్టు చేశారు. అదుపులోకి తీసుకున్న ఎంపీలను బస్సు ఎక్కించి పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్టేషన్‌కు తరలిం చారు. కాగా, ఈ సందర్భంగా లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. 'వాస్తవం ఏమిటంటే బిజెపి నేతలు నిజం మాట్లాడలేరు.

మిగతా 2లో

## 60 ఏళ్ల ఆదాయపు పన్ను చట్టానికి స్వస్తి.. లోక్‌సభలో కొత్త బిల్లు పాస్

ప్రతిపక్షాల తీవ్ర నిరసనల మధ్య లోక్‌సభలో రెండు కీలక ఆర్థిక బిల్లులు పాస్
మూజువాణి ఓటుతో ఆదాయపు పన్ను బిల్లు, పన్నుల చట్టాల సవరణ బిల్లుకు ఆమోదం
ఆరు దశాబ్దాల నాటి 1961 ఆదాయపు పన్ను చట్టం స్థానంలో కొత్త చట్టం
ఎన్నికల జాబితాల ప్రత్యేక సవరణను వ్యతిరేకిస్తూ విపక్షాల ఆందోళన
సౌదీ అరేబియా పెట్టుబడులకు పన్ను మినహాయింపులు కల్పించే సవరణలు
వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్న కొత్త ఆదాయపు పన్ను చట్టం




న్యూఢిల్లీ:ప్రతిపక్ష సభ్యుల తీవ్ర నిరసనలు, నినాదాల మధ్యే కేంద్ర ప్రభుత్వం రెండు కీలక ఆర్థిక బిల్లులను లోక్‌సభలో ఆమోదింపజేసుకుంది. సోమవారం సభలో తీవ్ర గందరగోళం నెలకొన్నప్పటికీ, ఆదాయపు పన్ను బిల్లు-2025, పన్నుల చట్టాల (సవరణ) బిల్లు-2025 మూజువాణి ఓటుతో ఆమోదం పొందాయి. ఎన్నికల జాబితాల ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వ్యతిరేకిస్తూ విపక్షాలు ఆందోళనకు దిగాయి.సోమవారం సాయంత్రం 4 గంటలకు సభ ప్రారంభమైన వెంటనే, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రెండు బిల్లులను ప్రవేశపెట్టారు. అదే సమయంలో ప్రతిపక్ష సభ్యులు "ఓట్ల దొంగతనం ఆపండి", "ఎస్ఐఆర్ వాపస్ తీసుకోండి" అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ గందరగోళం నడుమనే స్పీకర్ స్థానంలో ఉన్న సంధ్యా రాయ్ బిల్లులపై ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేశారు. కొత్తగా ఆమోదం పొందిన ఆదాయపు పన్ను బిల్లు, 2025, గత ఆరు దశాబ్దాలుగా అమల్లో ఉన్న 1961 నాటి చట్టం స్థానంలోకి రానుంది. బీజేపీ ఎంపీ బైజయంత్ పండా నేతృత్వంలోని పార్లమెంటరీ సెలెక్ట్ కమిటీ చేసిన 285 సిఫార్సులను ఈ కొత్త బిల్లులో పొందుపరిచారు. ఈ బిల్లు ద్వారా పన్నుల భాషను సరళతరం చేయడం, మినహాయింపులపై స్పష్టత ఇవ్వడం,

మిగతా 2లో

ప్రజాభూమి

## రాజ్యాంగాన్ని రక్షించేందుకు పోరాడతాం

మొదటిపేజీ తరువాయి

అయితే నిజం ఏంటో దేశం ముందు ఉంది. ఈ పోరాటం రాజకీయమైనది కాదు. ఈ పోరాటం రాజ్యాంగాన్ని కాపాడటానికి. ఈ పోరాటం ఒక మనిషికి.. ఒక్క ఓటు కోసమే. మాకు కచ్చితమైన ఓటర్ల జాబితా కావాలి' అని ఆయన డిమాండ్ చేశారు.


ఇక కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ మాట్లాడుతూ.. 'బిజెపి నేతలు భయపడుతున్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పిరికిది' అని



ఆమె అన్నారు.నేడు ప్రతిపక్ష పార్టీల ఎంపీలు మార్చ్‌ను ప్రారంభించగానే అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బారికేడ్లను ఏర్పాటు చేసి పోలీసులు అడుగడుగునా అడ్డుకునేందుకు ప్రయత్నిం చారు. ఎస్‌పి నేత అఖిలేష్ యాదవ్ బారికేడ్లను దూకి మరీ మార్చ్‌ను కొనసాగించారు. పోలీసులకు, ఎంపీలకు జరిగిన ఘర్షణల్లో తోపులాట జరిగింది. ఈ తోపులాటలో మహిళా ఎంపీలు కిందపడిపోయారు. దీంతో ఎంపీలు రోడ్డుపైనే బైఠాయించి నిరసన చేశారు.

# సంపాదకీయం

## ప్రత్యేక రాయలసీమ నినాదం ఎవరిది ?




ఉమ్మడి ఏపీ కాస్తా రెండుగా మారింది. ఇక విభజన జరిగి కూడా దశాబ్దం దాటింది. ఏపీ ఇంకా కుదురుకోలేదు. ఈ రోజుకి కూడా రాజధాని అన్నది లేదు. కేంద్ర ప్రభుత్వం అయితే అధికారికంగా అమరావతిని రాజధానిగా గుర్తించాల్సి ఉంది. అమరావతి రాజధానికి ఒక రూపూ రేఖా రావాలని అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం నానా ప్రయత్నాలు చేస్తోంది. అయితే ఈ మధ్యలో మరో సారి ప్రాంతీయ ఉద్యమాలకు తెర లేచే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఏపీలో రాయలసీమ కోస్తా ఉత్తరాంధ్ర జిల్లాలు మూడు ప్రధాన రీజియన్లుగా ఉన్నాయి. ఇందులో కోస్తా ఉత్తరాంధ్ర మొదటి నుంచి ఒకే మాట మీద ఉంటున్నాయి. రాయలసీమ కూడా అలాగే ఉంటోంది కానీ కొన్ని సందర్భాల్లో మాత్రం వేరే స్వరం వినిపించింది. ఇక 1953లో ఉమ్మడి మద్రాస్ నుంచి అప్పటి పద కొండు జిల్లాల ఆంధ్ర రాష్ట్రం విడిపోయిన పుడు రాయలసీమ మేము మద్రాస్ లోనే ఉంటామని చెప్పడం జరిగింది అని చరిత్రకారులు చెబుతారు. తమకు మద్రాస్ తోనే బాగుందని అభివృద్ధి కూడా సాగుతుందని సీమ నేతలు నాడు పట్టుబట్టారు అంటారు.అయితే రాయలసీమ కలవకపోతే కోస్తా ఉత్తరాంధ్ర జిల్లాలు చిన్నవిగా అయిపోతాయి. అలా చిన్న రాష్ట్రం ఇవ్వడానికి కేంద్రం కూడా అంగీక రించేది ఉండదన్న ఆలోచనతో సీమను కలుపుకునిపోయేందుకు చాలా మంది నాయకులు ప్రయత్నాలు చేశారు. ఈ నేపథ్యంలో అనేక ఒప్పందాలు కూడా ముందు పెట్టుకుని చర్చిం చారు. అలా శ్రీభాగ్ ఒప్పందాన్ని చేసుకున్నారు. ఆ మీదటనే రాయలసీమ కోస్తాంధ్రాతో కలిసేందుకు ముందుకు వచ్చింది అన్నది చరిత్ర చెబుతున్న విషయం. శ్రీభాగ్ ఒప్పందం ప్రకారం హైకోర్టు కానీ రాజధాని కానీ ఏదో ఒకటి రాయలసీమకు ఇవ్వాలని.మరో వైపు చూస్తే 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు అయింది. సీమ వాసుల కోరిక మేరకు కర్నూల్ రాజధాని అయింది. హైకోర్టు కోస్తాకు దక్కింది. అలా గుంటూరులో ఏర్పాటు చేశారు. ఇక ఏయూ విశాఖలో ఉత్తరాంధ్రా కోసం ఏర్పాటు చేశారు. ఇలా సాగుతున్న నేపధ్యంలో మూడేళ్ళు తిరగకుండానే విశాలాంధ్రా అంటూ నాటి హైదరాబాద్ స్టేట్ లో ఆంధ్ర రాష్ట్రం కలిసింది. దాంతో ఆంధ్ర ప్రదేశ్ 1956 నవంబర్ 1న అవతరించింది. దాంతో రాజధానిగా హైద్దరాబాద్ అయింది. హైకోర్టు కూడా హైదరాబాద్ కి తరలివెళ్ళింది.ఇక 2014లో ఉమ్మడి ఏపీ విభజన జరిగింది. దాంతో 13 ఉమ్మడి జిల్లాలతో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. అయితే రాజధానిని అమరావతిలో ఏర్పాటు చేస్తున్నారు. హైకోర్టు అక్కడే ఉంది. దాంతో తమకు ఏమి ఒరిగింది అన్నదే రాయలసీమ వాసుల ఆవేదన అంటున్నారు. కోస్తా జిల్లాలతో తమను కలపవద్దు అని రాయల తెలంగాణా ఏర్పాటు చేయమని కూడా తెలంగాణా ఉద్యమ సమయంలో రాయలసీమ ప్రముఖ నేతలు కోరిన సంగతిని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి. దాంతో మరోసారి ప్రత్యేక రాయలసీమ అని నినాదం మొదలైంది.రాయలసీమను ప్రత్యేక రాష్ట్రంగా చేయమని రాయలసీమ రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కుంచం వెంకట సుబ్బారెడ్డి కోరుతున్నారు. లేదా కేంద్ర పాలిత ప్రాంతం అయినా రాయలసీమకు ఇవ్వాలని ఆయన అంటున్నారు. ఈ మేరకు తమ తీర్మానాన్ని పార్లమెంట్ లో చర్చకు పెట్టి ఆమోదించాలని కోరుతూ ప్రధాని నరేంద్ర మోడీకి వినతిపత్రం కూడా ఇచ్చామని ఆయన చెబుతున్నారు. సాగునీటి విషయంతో పాటు విద్యా ఉపాధి పరంగా తమకు తీరని అన్యాయం జరుగుతోందని అందుకే ప్రత్యేక రాష్ట్రం కోరుతున్నామని అంటున్నారు.ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచి రాయలసీమ విడిపోయేటపుడు ఉన్న జిల్లాలు తరువాత కాలంలో తమిళనాడు కర్ణాటకలో కలసిపో యాయి. అయితే ఆ జిల్లాలను కూడా వెనక్కి తెచ్చి రాయలసీమలో కలపమని ఆయన కోరుతున్నారు. 1952లో ఆంధ్ర రాష్ట్రం ఉమ్మడి మద్రాస్ నుంచి వేరు పడిన పుడు కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు, అనంతపురం, నెల్లూరు, ప్రకాశం, వేలూరు క్రిష్ణగిరి, బళ్ళారి, రాయచూరు, చిత్రగిరి కోలార్ వంటివి కలిపి 12 జిల్లాలు రాయలసీమ లో ఉండేవని ఆయన గుర్తు చేశారు. అందువల్ల వాటితో కలిపి కొత్త రాష్ట్రం చేస్తే తమ మానన తాము ఉంటామని అంటున్నారు.

తమిళనాడు, కర్ణాటకలో కలిపిన జిల్లాలను వెనక్కి ఇవ్వడం జరిగేది కాదు, ఇక నెల్లూరు ప్రకాశం కోస్తాలోనే ఉన్నాయని అంటున్నారు. మరి ఇవన్నీ అయ్యే పనేనా అని అంటున్నారు. పైగా విభజన గాయాలు ఇంకా పచ్చిగానే ఏపీలో ఉన్నాయని ఇపుడు మరో రాష్ట్ర డిమాండ్ సమంజసమేనా అని అంటున్నారు. అయితే 2029 లోగా తమకు కొత్త రాష్ట్రం కావాలని ఆయన కోరుతున్నారు. చూడాలి మరి ఇది కొందరి నినాదం అవుతుందా లేక భావోద్వేగాలు ఇందులో జత కూడుతాయా అన్నది.

# శభాష్ మురళీ గౌడ్...!

మొదటిపేజీ తరువాయి

ఇది దుష్ట చర్యలు, దుర్వినియోగం వంటి అనేక నేరపూరిత కార్యకలాపాలను కలిగి ఉంటుంది. ఒక పదవిలో ఉన్నవారు తమ అధికారాలను చట్టవిరుద్ధంగా వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడమే అవినీతి. ఒక వ్యక్తిని ఒక విధిని సరిగ్గా నిర్వర్తించేలా ప్రోత్సహించడానికి లేదా సరిగ్గా నిర్వర్తించినందుకు బహుమతిగా లంచం ఇవ్వడం లేదా తీసుకోవడం కూడా అవినీతి కిందికి వస్తుంది. ముఖ్యంగా విజయవాడ పురపాలక శాఖ కార్యాలయ పరిధిలో పట్టణ ప్రణాళిక శాఖ కార్యాలయ -1 ఉంది.మొత్తం విజయవాడ నగరానికి పట్టణ ప్రణాళిక విభాగం కార్యాలయాలు మూడు ఉంటాయి .మొదటి విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఉంటుంది ఈ కార్యాలయ.పరిధిలో ఏదయినా నిర్మాణం చేపట్టాలంటే వంద గజాల వరకు ఒకరి పరిధి,ఆపై 500 గజాల వరకు ఒకటవ కార్యాలయ పరిధిలోనే పరిశీలన అనుమతుల మంజూరు ఇలా అన్ని జరిగిపోయాయి దీనికి సంబంధించి ఒక డీసీపీ, ఇద్దరు టిపిఓ లు ముగ్గురు ఇంచార్జ్ బీల్డింగ్ ఇన్స్పెక్టర్ లు ఉంటారు.

వారే బోస్, మురళీ గౌడ్,రిజ్వానా,నేతాజీ, ప్రదీప్,వసంత్.వీరందరూ కలిసి పశ్చిమ నియోజకవర్గ పరిధిలో 37వ డివిజన్ వట్సూరి వారి వీధి డోర్ నెంబర్11-11- 17/బి ,అదే డివిజన్ మహదేవ్ ఎలక్ట్రికల్ పక్కన జై కిసాన్ స్కూల్ రోడ్డు ప్రాంతంలో డోర్ నెంబర్11- 25- 74/A/5, సామరంగ చౌక్ వన్ టౌన్, కేటి రోడ్డు డోర్ నెంబర్ 9-76-71 కొత్తపేట, ఇంటి నిర్మాణం పేరుతో ప్లాన్ తీసుకొని పాత భవనంపై మరొక ఫ్లోర్ నిర్మాణం చేపట్టి పార్కింగ్ ప్రాంతంలో కమర్షియల్ గా నిర్మాణంగా38వ డివిజన్ విద్యాధరపురం స్మార్ట్ స్కూల్ ఎదురుగా డోర్ నెంబర్ 1- 1/7- 20, అడుగున్నర దారిలో కింద పార్కింగ్ చూపెడుతూ అదనంగా మరొక ఫ్లోర్ నిర్మాణం ,39వ డివిజన్ ఆర్టిసి వర్క్ షాప్ రోడ్డు బెజవాడ రాజారావు స్కూల్ పై పార్కింగ్ ప్రాంతాన్ని చూపించి అదనంగా మరొక ఫ్లోర్ నిర్మాణం, 39 వ డివిజన్ షాదీ ఖానా నియర్ డోర్ నెంబర్1/3/18/13 ఎదురుగా పెంట్ హౌస్ నిర్మాణం.42వ డివిజన్ రైతు బజార్ రోడ్డు,నియర్ డోర్ నెంబర్76- 14- 170, ఎదురుగా ఉన్న బిల్డింగ్ ఇంటి నిర్మాణం పేరుతో ప్లాన్ తీసుకొని,కమర్షియల్ గా నిర్మాణం చేపట్టి పార్కింగ్ ప్రదేశంగా చూపెడుతూ అదనంగా మరొక ఫ్లోర్ వేసి ఆపై పెంట్ హౌస్ నిర్మాణం చేపట్టి పార్కింగ్ ప్రాంతాన్ని వదలకుండా కమర్షియల్ గా నిర్మాణం,ఇదే డివిజన్ ఆర్టిసి వర్క్ షాప్ మెయిన్ రోడ్డు లో ఇంటి నిర్మాణం పేరుతో ప్లాన్ తీసుకొని కమర్షియల్ గా నిర్మాణం చేపట్టి కింద సెల్లార్ పార్కింగ్ ప్రదేశాన్ని గోడౌన్ గా నిర్మించి పైన మరొక ఫ్లోర్,43వ డివిజన్ ఐరన్ యార్డులో దర్గా భూములకు సంబంధించిన స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా ప్లాట్ నెంబర్ 504 పక్కన భారీగా రేకుల షెడ్డు నిర్మాణం.

ఇదే డివిజన్ ఐరన్ యార్డ్ లో షాప్ నెంబర్ 88 పక్కన ఎటువంటి అనుమతులు లేకుండా కమర్షియల్ గా భారీ రేకుల షెడ్డు నిర్మాణం. హెచ్.బి కాలనీ హెచ్ ఐ జి ఫ్లాట్ నెంబర్424 లో భారీ అక్రమ నిర్మాణం. ఊర్మిళా నగర్ పోలేరమ్మ గుడి ఎదురుగా డోర్ నెంబర్76- 17- 08, పక్కన ఇంటి నిర్మాణం పేరుతో ప్లాన్ తీసుకొని కమర్షియల్ గా నిర్మాణం చేపట్టి, ఆపై మరొక ఫ్లోర్ నిర్మించి, ఆ పైన పెంట్ హౌస్ నిర్మాణం,45వ డివిజన్ కరెంట్ ఆఫీస్ రోడ్డు ఏకలవ్య నగర్ డోర్ నెంబర్76- 16- 299A పెంట్ హౌస్ నిర్మాణాలు. ఇదే డివిజన్ ఫిలదిలిపియా చర్చ్ ఎదురు రోడ్డులో డోర్ నెంబర్ 76- 13- 92/32 రెండు అక్రమ నిర్మాణాలు "చేపట్టినా ఈ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు.

బిల్డింగ్ ఇన్స్పెక్టర్ రిజ్వానా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ నిర్మాణా దారులు వద్ద నుండి లక్షలాది రూపాయలు అందుకొని అక్రమ నిర్మాణదారులకు సహకరించారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి ఈ అక్రమ నిర్మాణాల్లో బిల్డింగ్ ఇన్స్పెక్టర్ రిజ్వానా మరియు ఇన్చార్జి బిల్డింగ్ ఇన్స్పెక్టర్ నేతాజీ పలు అనేక అవినీతి అక్రమాలకు పాల్పడి, అక్రమ నిర్మాణాలపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా, అక్రమ నిర్మాణదారులకు అండగా నిలుస్తూ కార్పొరేషన్ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని అక్కడి ప్రజలు వాపోతున్నారు.

అయితే పశ్చిమ నియోజకవర్గం లో గట్టు వెనక ప్రాంతమైన 40,43, 45వ డివిజన్లలో నిబంధనలకు విరుద్ధంగా అనేక అక్రమ నిర్మాణాలు చోటు చేసుకున్నాయని, బిల్డింగ్ ఇన్స్పెక్టర్ మురళి గౌడ్ మరియు ఇన్చార్జి బిల్డింగ్ ఇన్స్పెక్టర్ వసంత్, ప్రదీప్ లు అనేక అవినీతి అక్రమాలకు పాల్పడి కార్పొరేషన్ ఆదాయానికి భారీగా గండి కొట్టారని అనేక పత్రికలు ఘోషిస్తున్నా వారి అవినీతి ని అరికట్టే నాథుడు లేరా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.. అక్రమ నిర్మాణదారులకు అండగా నిలుస్తూ అక్రమ నిర్మాణాలపై ఎటువంటి చర్యలు చేపట్టకుండా అనేక అవినీతి అక్రమాలకు పాల్పడిన బిల్డింగ్ ఇన్స్పెక్టర్ ల పై విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని సోమవారం స్పందనలో అనేక మంది ఫిర్యాదులు కూడా ఇవ్వడమైనది. అయితే వీరి అవినీతిని కప్పిపుచ్చుకునే ప్రయత్నం లో భాగంగా సోమవారం స్వాతి రోడ్డు 42 డివిజన్ లో వీరే ఓ చిన్న పెంట్ హౌస్ వేసుకునేలా అనుమతి ఇచ్చి తిరిగి కూల్చివేయడం జరిగింది.

ఏదయితే మురళీ గౌడ్, ఇంచార్జ్ బీల్డింగ్ ఇన్స్పెక్టర్ లు ప్రదీప్,వసంత్ లు పర్యవేక్షణ చేస్తున్నారో అక్కడ భారీ నిర్మాణాలు చేపడుతున్న ఆ నిర్మానాల జోలికి వెళ్లకుండా అటు ఆయా డివిజన్ కార్పొరేటర్ లకు ,ఇటు మీడియా వారికి అక్తమ నిర్మాణ దారులతో అమ్యామ్యా కూడా చేయిస్తూ వీరి అవినీతి బట్టబయలు కాకుండా ఉద్యోగం చేస్తున్న వైనం కనిపిస్తుంది. ఇలాంటి అధికారుల సచ్ఛీలత, నిజాయితీ, నిబద్ధత వెనుక ఉన్న అవినీతి కథకు ఎప్పుడు ముగింపు పడుతుందో మరి. బాధితులు స్పందన ఫిర్యాదులో న్యాయం లభించక పోతే హైకోర్టు ను ఆశ్రయించే ఆలోచన లో కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అప్పుడు హైకోర్టు చర్యలతో నైన ఈ అవినీతి అధికారులకు సరైన గుణపాఠం చెబుతారని ఆశించాలి.

# ఉచిత బస్సు పథకం మార్గదర్శకాలు విడుదల

మొదటిపేజీ తరువాయి

అలానే బస్టాండ్‌లలో తగిన సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఎండీని ఆదేశిస్తూ రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ పథకం పూర్తిగా అమలులో ఉంటుంది: గత ప్రభుత్వం ఆర్టీసీని విచ్ఛిన్నం చేసిందని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. అన్ని ఒడిదుడుకులను ఓర్చుకుని మహిళలకు 'స్త్రీ శక్తి' పథకం అమలు చేస్తుంటే వైఎస్సార్సీపీ ఓర్చుకోలేకపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు మేలు చేస్తుంటే సాక్షి మీడియా విష ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి తల్లి, చెల్లికి ఈ పథకం ద్వారా లబ్ది చేకూరుస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 'స్త్రీ శక్తి' పథకం పూర్తిగా అమలులో ఉంటుందని తేల్చిచెప్పారు. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, మెట్రో, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులు 74 శాతం రాష్ట్రవ్యాప్తంగా అధిక సంఖ్యలో నడుస్తున్నాయని వీటిలోనే ఎక్కువమంది మహిళలు ప్రయాణిస్తారని అన్నారు. అందువల్ల ఈ బస్సుల్లోనే ఉచిత ప్రయాణాన్ని అమలు చేసి, ఎక్కువ మందికి లాభం చేకూరుస్తున్నామని చెప్పారు. ఆర్టీసీ ఆర్థిక స్థితిని దృష్టిలో ఉంచుకొని, పథకం దీర్ఘకాలం నిలబడేలా ఆర్థిక సమతుల్యతతో అమలు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని రకాల బస్సుల్లో ఒకేసారి అమలు చేస్తే ఆర్టీసీపై భారీ భారం పడుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ప్రయాణం కొనసాగుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా రోజూ లక్షలాది మహిళలు ఉద్యోగాలు, విద్య, వైద్య సేవల కోసం ఉచితంగా ప్రయాణించే అవకాశం పొందనున్నారని మంత్రి వెల్లడించారు.

## రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: మంత్రి దుర్గేష్

మొదటిపేజీ తరువాయి

అదేవిధంగా ఇండస్ట్రీలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అపాయింట్‌మెంట్ ఇప్పించాలని వారు కోరినట్లు చెప్పారు. ఏపీలో సినీ పాలసీ అభివృద్ధికి పాలసీ తీసుకురావాలని విజ్ఞప్తి చేసినట్లు వివరించారు. రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేస్తామని మంత్రి చెప్పారు. ఏపీలో స్టూడియోల నిర్మాణం, డబ్బింగ్ థియేటర్ల నిర్మాణానికి ప్రొడ్యూసర్లు సంసిద్ధత వ్యక్తం చేశారని తెలిపారు. సినీ పరిశ్రమ ఎదుర్కొనే సమస్యలను , చర్చించాల్సిన అంశాలను ప్రాథమికంగా తన దృష్టికి తీసుకొచ్చారని కందుల దుర్గేష్ వెల్లడించారు.సినిమాకు పెట్టిన బడ్జెట్ ప్రాతిపదికగా ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్మాతలు కోరినట్లు కందుల దుర్గేష్ వివరించారు. త్వరలో సినిమా రంగ అభివృద్ధికి ప్రత్యేక పాలసీ తీసుకురావాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని చెప్పారు. పెద్ద చిత్రాలు, చిన్న చిత్రాలను ప్రోత్సహించేలా పాలసీని రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఏపీలో సినిమా పరిశ్రమ అభివృద్ధికి చెందేలా ప్రత్యేక ప్రోత్సాహకాలు అందులో ఉంటాయని వెల్లడించారు. తెలంగాణలో సినీ కార్మికుల ఆందోళన అంశం చర్చకు రాలేదని మంత్రి పేర్కొన్నారు. ఏపీలో సినీ పరిశ్రమ అభివృద్ధికి సూచనలు ఇచ్చామని నిర్మాతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి దుర్గేష్‌ను కోరామని చెప్పారు. డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లను ఆదుకునేలా ప్రోత్సాహకాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. సినీ రంగాన్ని ప్రత్యేక పరిశ్రమగా గుర్తించాలని కోరినట్లు వివరించారు. థియేటర్ల యజమానులు నష్టపోతున్న దృష్ట్యా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశామని నిర్మాతలు వెల్లడించారు.చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ను కలుస్తాం : ఆంధ్రప్రదేశ్‌లో సినీ పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక పాలసీ రూపొందించాలని మంత్రి దుర్గేష్‌ను కోరామని నిర్మాతలు వివరించారు. సినీ సమస్యల పరిష్కారానికి సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అపాయింట్‌మెంట్ ఇప్పించాలని కోరినట్లు చెప్పారు. అందుకు మంత్రి అంగీకరించారని తెలిపారు. త్వరలోనే చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ను కలుస్తామని నిర్మాతలు పేర్కొన్నారు.

# ఎపిలో 3 రోజులు భారీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలో తీరప్రాంత మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సలహా ఇచ్చింది. ఈ వర్షాల ప్రభావం ముఖ్యంగా నెల్లూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, బాపట్ల, తెనాలి, ఓంగోలు, విశాఖపట్టణం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో ఎక్కువగా ఉంటుందని అంచనా వేసింది.ఉమ్మడి రాయలసీమ జిల్లాల్లో వర్షాలు జోరుగా కురుస్తున్నాయి. వైఎస్సార్ కడప జిల్లాలో వానలు దంచికొడుతున్నాయి. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు పెన్నా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. సిద్ధవట వద్ద నది పరవళ్లు తొక్కుతోంది. కొంతకాలంగా వర్షాభావంతో ఎడారిని తలపించిన పెన్నా నది ఒక్కసారిగా జలకళను సంతరించుకుంది. క్రమంగా నీటిమట్టం పెరుగుతోంది. ఈ దృశ్యాన్ని చూసేందుకు సందర్శకులు భారీగా తరలివస్తున్నారు. నది వద్ద సెల్ఫీలు తీసుకుంటూ సరదగా గడుపుతున్నారు. మరోవైపు వైఎస్సార్ కడప జిల్లాలో జలపాతాలు సవ్వడి చేస్తున్నాయి. కొండాపురం మండలం చామలూరు వద్ద బాలప్పకోన సమీపంలోని ఎర్రమలకొండల పైనుంచి దిగువకు నీరు దూకుతూ కనువిందు చేస్తోంది. చుట్టూ దట్టమైన అడవి మధ్యలో ఎత్తైన కొండపై నుంచి సుమారు 30 అడుగుల కిందికి పాలనురగలా పడుతోంది. దాదాపు ఆరేళ్ల తర్వాత జలపాతం కనువిందు చేయడంతో దానిని తిలకించేందుకు స్థానికులతో పాటు పర్యాటకులు తరలి వస్తున్నారు. చాపాడు మండలం సీతారామపురం వద్ద కుందూనదిపై ఉన్న వంతెన ప్రమాదకరంగా మారింది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి వస్తున్న వరద నీటితో పాటు కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ కడప జిల్లాల్లో కురుస్తున్న వర్షాలతో కుందూ పరివాహక ప్రాంతంలోని వాగులు, వంకల నుంచి నీరు వచ్చి చేరుతోంది. ఫలితంగా సీతారామపురం వద్ద దాదాపు 18,000ల క్యూసెక్కుల వరద వస్తున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. వరద ప్రవాహం వెంట వస్తున్న గుర్రపు డెక్క పెద్ద ఎత్తున కొట్టుకొని వంతెన కింద నుంచి వరద వెళ్లే మార్గంలో అడ్డుపడుతోంది. నిర్లక్ష్యం చేసే వంతెనకు ప్రమాదం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కర్నూలు జిల్లాలో జోరుగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఆస్పరి మండలంలో పుప్పాలదొడ్డి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఫలితంగా బిల్లేకల్-ఎమ్మిగనూరు మధ్య వాహన రాకపోకలు నిలిచిపోయాయి. మరోవైపు హంద్రీ వాగుకు వరద పొటెత్తడంతో వలకొండ గ్రామంలోకి నీరు వచ్చి చేరింది. గూడూరు మండలం పెంచికలపాడు వద్ద వక్కెర వాగు పొంగి పొర్లుతోంది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పత్తికొండ మండలం అటికలగుండు గ్రామంలోకి వర్షపు నీరు చేరింది.

ఆదోని మండలంలో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. బసాపురం గ్రామంలో మేక దూడ వంక పొంగి పొర్లుతోంది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఆదోని పట్టణానికి ఐదు కిలోమీటర్ల దూరం ఉన్న తమ ఊరికి వంక ప్రవాహం వల్ల రాకపోకలు నిలిచిపోయాయని బసాపురం గ్రామస్థులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన వంతెన నిర్మించాలని వారు కోరుతున్నారు. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో రాత్రి కురిసిన భారీ వర్షానికి వీధులన్నీ జలమయమయ్యాయి. ఈ క్రమంలో స్థానిక గ్రంథాలయం సర్కిల్ మార్గంలో ఇంటికి వెళ్తున్న 65 ఏళ్ల నాగరాజు అనే వ్యక్తి జారిపడి నీట మునిగి మృతి చెందాడు. ఈ ఉదయం పారిశుద్ధ కార్మికులు గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మరోవైపు భారీ వర్షానికి ముదిగుబ్బ మండలం గంగిరెడ్డిపల్లి-కొడవండ్లపల్లి గ్రామాల మధ్య మద్దిలేరు వాగుపై ఉన్న వంతెన కొట్టుకుపోయింది దీంతో 15 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

## 60 ఏళ్ల ఆదాయపు పన్ను చట్టానికి స్వస్తి.. లోక్‌సభలో కొత్త బిల్లు పాస్

మొదటిపేజీ తరువాయి

గృహ రుణంపై వడ్డీ, ప్రామాణిక తగ్గింపులు వంటి విషయాల్లో ఉన్న సందిగ్ధతలను తొలగించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కొత్త చట్టం 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తుందని ప్రభుత్వం ప్రకటించింది.దీంతో పాటు ఆమోదం పొందిన పన్నుల చట్టాల (సవరణ) బిల్లు ద్వారా పలు సంస్కరణలు చేపట్టారు. యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (యూపీఎస్) చందాదారులకు కూడా న్యూ పెన్షన్ స్కీమ్ (ఎన్‌పీఎస్) తరహాలోనే పన్ను మినహాయింపులు వర్తింపజేయనున్నారు. అలాగే, భారత్‌లో పెట్టుబడులు పెట్టే సౌదీ అరేబియాకు చెందిన పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్‌కు ప్రత్యక్ష పన్నుల నుంచి ఉపశమనం కల్పించారు. ఆదాయపు పన్ను సోదాల కేసుల్లో బ్లాక్ అసెస్‌మెంట్‌కు సంబంధించిన నిబంధనలను కూడా ఈ బిల్లు ద్వారా క్రమబద్ధీకరించారు. బిల్లుల ఆమోదం అనంతరం కూడా ప్రతిపక్షాల ఆందోళనలు కొనసాగడంతో సభను మంగళవారానికి వాయిదా వేశారు. మరోవైపు, యువతలో అధికమవుతున్న మొబైల్ ఫోన్ల వాడకం, ఇంటర్నెట్‌లో అశ్లీల సమాచారం వంటి అంశాలపై చర్చల అనంతరం రాజ్యసభ కూడా వాయిదా పడింది.

## నవ వధువుకు బంగారు తాళిబొట్టు, పట్టుబట్టలు అందజేత

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



స్థానిక 32 వ వార్డు చెరువుగట్టు ప్రాంతానికి చెందిన నవ వధువు వందనకు విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు బంగారు తాళిబొట్టు, పట్టుబట్టలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకపక్క వార్డు అభివృద్ధికి ప్రజాప్రతినిధిగా కృషి చేస్తూనే మరోపక్క కే ఎన్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తన సొంత నిధులతో సేవా కార్యక్రమాలను నిర్విరామంగా కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సహకారంతో తన వార్డును మోడల్ వార్డుగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా తన సేవలు కొనసాగుతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శాలివాహన, అప్పారావు, జానకి, భారతి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ పారిశుధ్యంపై త్వరిత చర్యలు తీసుకోవాలి

### గాజువాక ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



పట్టణ పారిశుధ్యంపై పెరుగుతున్న ఆందోళనలను పరిష్కరించడానికి, గాజువాక ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదివారం నియోజకవర్గంలోని ప్రధాన రహదారులు, డంపింగ్ యార్డులు, ఆట స్థలాలు మరియు శ్మశానవాటికలను జివిఎంసి కమిషనర్‌తో కలిసి విస్తృతంగా తనిఖీ చేశారు. డంపింగ్ యార్డ్ పారిశుధ్యంపై త్వరిత చర్యలు తీసుకోవాలని పల్లా ఆదేశించారుఅనేక డంపింగ్ యార్డులలో, సమీప పరిసరాల్లో వ్యాపించిన దుర్వాసనపై రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు మరియు తక్షణ పరిష్కార చర్యల కోసం స్పష్టమైన సూచనలు జారీ చేశారు. పేరుకుపోయిన చెత్తను తొలగించడమే కాకుండా, సరిహద్దు గోడలను నిర్మించాలని లేదా దుర్వాసనను అరికట్టడానికి మరియు దాని వ్యాప్తిని నివారించడానికి సమర్థవంతమైన కవరింగ్‌లను అమలు చేయాలని ఆయన పౌర అధికారులను ఆదేశించారు. కలుషితమైన నీటి స్తబ్దత మరియు అపరిశుభ్రమైన వ్యర్థాల నిల్వ ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పుగా పరిణమిస్తుందని మరియు ఆలస్యం లేకుండా వాటిని తొలగించాలని ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీలో స్థానిక కార్పొరేటర్లు, జీవీఎంసీ అధికారులు మరియు టీడీపీ నాయకులు పాల్గొన్నారు, పరిశుభ్రమైన గాజువాక వైపు డ్రైవ్ యొక్క సహకార స్వభావాన్ని నొక్కి చెప్పారు.

## చేనేత భవనానికి భీమిలిలో స్థలం

### నేతన్నలకు కూటమి ప్రభుత్వం అండఎమ్మెల్యే గంటా

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



చేనేత వృత్తుల వారి కమ్యూనిటీ హాల్ కోసం భీమిలిలో స్థలాన్ని కేటాయిస్తానని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. తగరపువలసలోని శ్వేతా కన్వెన్షన్ లో సోమవారం ఏర్పాటు చేసిన "నేతన్నల నేస్తంగా కూటమి ప్రభుత్వం" కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. వ్యవసాయం తర్వాత పెద్ద రంగమైన చేనేతకు కూటమి ప్రభుత్వం అండగా నిలబడుతుందని భరోసా ఇచ్చారు. జాతీయ చేనేత దినోత్సవం నాడు దేశంలో ఎక్కడా లేని విధంగా నేతన్నలకు ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక వరాలు ప్రకటించారని తెలిపారు. మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తు అందిస్తామని.. వస్త్రాల అమ్మకాలపై విధిస్తున్న 5 శాతం.జి.ఎస్.టి.ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని.. విజయవాడలో చేనేత మ్యూజియం ఏర్పాటు చేస్తామని.వివరించారు. చేనేత రంగానికి ప్రాధాన్యమిస్తామని యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారని ప్రశంసించారు. రాష్ట్ర చేనేత కళాకారులకు జాతీయ స్థాయిలో పది అవార్డులు వచ్చాయన్నారు. నేత వృత్తిపై ఆధారపడిన 17 ఉపకులాలను ఆదుకోవడానికి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా చేనేత కళాకారులను గంటా శ్రీనివాసరావు సన్మానించారు.

## 87వ వార్డ్ లో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గే, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పర్యటన...

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిదిలో జీవీఎంసీ కమిషనర్ కెతన్ గార్గేఎ టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాధం (జగన్) ఆధ్వర్యంలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధులకు వార్డ్ లో ప్రధాన సమస్యలుగా ఉన్న వడ్లపూడి లో ఉన్న ప్రధాన రహదారి, ప్రధాన కాలువ, సిద్ధార్థ నగర్ లో ఉన్న నాలుగు ఎకరాలు 50 సెంట్లు స్థలంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు మరియు 12ఎండీ ట్రీట్మెంట్ ప్లాంట్ ను అభివృద్ధి చేయుటకు నిధులు మంజూరు చేయించి పనులు పూర్తయే విదంగా కృషి చేయాలనీ లిఖిత పూర్వకంగా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తో కమిషనర్ కి అందజేయగా ఆయన స్పందించి ఆ పనులకు నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో వార్డ్ అధ్యక్షులు విజయరామరాజు, సెక్రటరీ బొట్టా ప్రకాష్, మాజీ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ రాజన్ రాజు,ఆనంద్ కుమార్, డీవీ. సూరిబాబు, కడుపుట్ల శ్రీను, జాన్ రమేష్, దాలయ్య, సింహాద్రి,తిరుమల నగర్ అస్సోసియేషన్ సభ్యులు, అధికారులు, గ్రామప్రజలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షపు నీరు రోడ్లపైకి రాకుండా చర్యలు చేపట్టండి. కమిషనర్ ఎన్.మౌర్య

ప్రజాభూమి,తిరుపతి



వర్షాలు కురుస్తున్న తరుణంలో నగరంలో ఎక్కడా వర్షపునీరు రోడ్లపైకి రాకుండా కాలువల్లో సజావుగా వెళ్లేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం అధికారులతో నగరంలోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువలు, లోతట్టు ప్రాంతాలను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నగరంలో ఎక్కడ వర్షపు నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముందస్తుగా కాలువల్లో పేరుకుపోయిన చేత, మట్టి తొలగించి వర్షపు నీరు, మురుగునీరు సజావుగా వెళ్లేలా చూడాలని అన్నారు. పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అన్నారు. నీరు నిలిచిన ప్రాంతాలను శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లాలని అధికారులను ఆదేశించారు. దోమలు వృద్ధి చెందకుండా ప్రతి రోజూ అన్ని వార్డుల్లో పాగింగ్ చేయాలని అన్నారు. లక్ష్మీపురం వద్ద ఏర్పాటు చేయనున్న కూడలి వివరాలను స్మార్ట్ సిటీ ఈఈ రవి కమిషనర్ కు వివరించారు. అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు రాజు, లలిత, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

## కాంట్రాక్టు లెక్చరర్స్ సర్వీస్ రెగ్యులరైజేషన్ ప్రక్రియ వెంటనే పునఃప్రారంభించాలి

### ప్రభుత్వానికి పిడిఎఫ్ ఎమ్మెల్సీ గోపిమూర్తి విజ్ఞప్తి

ప్రజా భూమి ప్రతినిధి తాడేపల్లి



ఎలక్షన్ కోడ్ కారణంగా చివరి దశలో నిలిచిపోయిన కాంట్రాక్టు లెక్చరర్స్ సర్వీస్ రెగ్యులరైజేషన్ ప్రక్రియ వెంటనే పునఃప్రారంభించాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం గుంటూరు జిల్లా తాడేపల్లిలో ఇంటర్మీడియట్ బోర్డు వద్ద కాంట్రాక్టు లెక్చరర్స్ పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జాయింట్ డైరెక్టర్ తాతారావు కి డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం అందజేశారు. కమీషనరేట్ ముందు బైఠాయించి న్యాయం చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మాణిక్యం గొర్ల,బిజె గాంధీ,కె.రత్న కుమారి,ఉమా,లతా తదితరులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రెగ్యులర్ ప్రక్రియ చిట్ట చివరి దశ వరకు తీసుకొచ్చి ఎలక్షన్ కోడ్ వచ్చే వరకు తాత్సారం చేసి గొంతు కోసిందని వాపోయారు. ఎన్నికల ప్రచార సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి అధికారంలోకి రాగానే న్యాయం చేస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని కోరారు. అదేవిధంగా మే నెలకి సంబంధించిన 2024 మరియు 2025 పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని,పదవీ విరమణ వయసు 62 కి పెంచాలని కోరారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలని కోరారు. లేని యెడల భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దయాకర్, కాశీరత్నం,జాన్ బాబు,శ్యాం కిరణ్, రామకృష్ణ, లక్ష్మణ్,కృష్ణమూర్తి, ఓబయ్య,ఖాదర్ వలీ,రేవతి తదితర నాయకులు రాష్ట్ర నలుమూలల నుండి సభ్యులు పాల్గొన్నారు.

---

గీత కార్మికుల సంక్షేమమే కూ టమి ప్రభుత్వ ధ్యేయం : డాక్టర్ చప్పిడి .

ప్రజాభూమి,కాజులూరు.



గీత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని గీత కార్మికులకు తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బిసి జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు .కరప మండలం యండమూరు గ్రామంలో కూటమి ప్రభుత్వం గీత కార్మికులకు బార్లలో 10% రాయితీ కల్పించినందుకు గాను కృతజ్ఞతా పూర్వకంగా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు .ఈ కార్యక్రమం గ్రామ కమిటీ అధ్యక్షులు మేడిశెట్టి పాండురంగ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఉండాలని డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ గీత కార్మికులకు 50 ఏళ్లు దాటిన తర్వాత అప్పట్లో 2000 పెన్షన్ ఇచ్చిన ఘనత చంద్రబాబు నాయుడదేఅని అలాగే గీత కార్మికులు ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి జారిపడితే 5 లక్షల చంద్రన్న భీమా ఇవ్వటం సుమారు లక్ష మంది గీత కార్మికుల భవిష్యత్తును చాలా విధాలుగా చంద్రబాబు నాయుడు అప్పట్లో ఆదుకున్నారు. 3500 పైగా రాష్ట్రంలో కలిగీత సమైక్యాలు ఉండగా సుమారు 1.6 లక్షలు కల్లు గీత కార్మికులకు అనేక విధాల ఉపయోగపడగా గత జగన్ ప్రభుత్వంలో జీవో 693 ద్వారా కల్లుగీత కార్మికుల యొక్క హక్కులను అణచివేసిందని అన్నారు. ఆదరణ పథకం కింద అప్పట్లో కల్లు గీత కార్మికులకు టీవీఎస్ ఎక్సెల్ మోటార్ వెహికల్స్ యంత్రాలు పనిముట్లు కూడా అందించడం జరిగింది ప్రస్తుతం మన కూటమి ప్రభుత్వం గీత కార్మికులకు లబ్ధి చేకూరేలా పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ అండగా ఉంటుందని మనిషిని ఈ సందర్భంగా మన ప్రియత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి లోకేష్ కి రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీకి ముఖ్యంగా శెట్టిబలిజ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు కి కృతజ్ఞతలు ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి తెలియజేశారు .కార్యక్రమంలో పలివెల జానకి రామయ్య సూరంపూడి రాంబాబు వనం కృష్ణ విత్తనాల అన్నవరం పితాని శేషయ్య జనసేన నాయకులుగంజా దుర్గాప్రసాద్ ఉప్పలపాటి రఘు స్వామి నగర్ మాజీ ఎంపీటీసీ కొండా వినాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డిటి సేవలకు అంతరాయం లేకుండా కొనసాగించండి

ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ ల్ చేయాలని కేంద్ర హోంమంత్రికి ఉమ్మడి అనంత జిల్లా ప్రజాప్రతినిధుల వినతి

ప్రజాభూమి, అనంతపురము



న్యూ ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి శఅమిత్ షాను సోమవారం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు, సహచర పార్లమెంట్ సభ్యులతో పాటు అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లాలో ఆర్డిటి (రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్) సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ సమస్య కారణంగా విదేశీ నిధులు నిలిచిపోయాయని, ఫలితంగా ఉమ్మడి అనంతపూర్ జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పేద ప్రజలకు అందుతున్న సేవలకు అవాంతరాలు, అడ్డంకులు ఎదురవుతున్నాయని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మా లక్ష్యం.. ఆర్డిటి సేవలు అంతరాయం లేకుండా కొనసాగి, పేద ప్రజలకు సహాయం నిరంతరం అందించబడేలా కృషి చేయడమేనని, అందుకు సహకరించాలని ముక్తకంఠంతో అమిత్ షా కు విన్నవించారు. కేంద్ర ప్రభుత్వం. ఆర్డిటికీ సంబంధించిన ఎఫ్ సి ఆర్ ఏను రెన్యువల్ చేయకపోవడంతో అనంతపురం జిల్లాలోని ఆర్డిటి సంస్థకు విదేశాల నుండి రావలసినటువంటి నిధులు నిలిచిపోవడంతో, ఈ అంశాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా దృష్టికి తీసుకెళ్లడానికి ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు ఢిల్లీకి వెళ్లారు. ఈ సందర్భంగా సోమవారం ఢిల్లీలోని తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ కార్యాలయంలో, కేంద్ర మంత్రులను, అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె. పార్థసారధితో కలిసి అనంతపురం జిల్లాలో ఆర్డిటి పేద ప్రజలకు అందిస్తున్నసేవలను హోంమంత్రికి తెలియజేయాల్సిన విషయాలపై చర్చించారు. అనంతరం ఉమ్మడి అనంతపురం జిల్లా శాసనసభ్యులు, సహచర పార్లమెంట్ సభ్యులు అమిత్ షాను కలిశారు. త్వరలోనే ఆర్డిటికి సంబంధించి సానుకూల నిర్ణయం రావచ్చని ప్రజాప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆర్డిటి పై కొన్ని వేల కుటుంబాలు ఆధారపడ్డాయని తెలిపాము : ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం జిల్లాలో గత ఐదున్నర దశాబ్దాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆర్డిటీ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ. రెన్యువల్ చేయాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు విజ్ఞప్తి చేసినట్లు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. జిల్లాకు చెందిన ఎంపీలు బీకే పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్, రాయదుర్గం కాలువ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, ఎమ్మెస్ రాజు, అమిలినేని సురేంద్రబాబు, ధర్మవరం టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, టిడిపి ఎంపీలతో కలిసి ఆయన ఆదివారం రోజు ఢిల్లీకి వెళ్లారు. సోమవారం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, పార్లమెంట్ వ్యవహారాల ఇన్చార్జ్ లావు శ్రీకృష్ణదేవరాయలుతో కలసి హోం మంత్రి అమిత్ షాను కలిశారు. జిల్లాలో ఆర్డిటీ అందిస్తున్న సేవా కార్యక్రమాల్లో గురించి ఎమ్మెల్యేలు, ఎంపీలు వివరించారు.



## ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరవేయాలని హరీష్ బాబు పిలుపు

### విద్యార్థులు ర్యాలీతో బత్తలపల్లి మారుమోగిన వందే మాతరం నినాదాలు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాలతో, ఈరోజు ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని బీజేపీ మండల అధ్యక్షులు ఆకులేటి భాస్కర్ నాయకత్వంలో నిర్వహించగా, మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రతి ఇంటిపైన త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయడం ద్వారా దేశభక్తిని, జాతీయ ఐక్యతను ప్రతిబింబించాలి. మన దేశ గౌరవం, సమైక్యత, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ ప్రతి పౌరుడు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలి అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శ్రీ విజేత హై స్కూల్, విజ్ఞాన భారతి స్కూల్, శ్రీ జ్యోతి హై స్కూల్, విద్యాధర హై స్కూల్ విద్యార్థులు పాల్గొని,మండల కేంద్రంలో ఘనంగా దేశభక్తి ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు చేతుల్లో జాతీయ పతాకాలతో, దేశభక్తి నినాదాలతో ఊరంతా ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించగా, ప్రజలు ఆత్మీయంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొని, వందే మాతరం, జయహింద్ నినాదాలతో ప్రాంగణాన్ని మార్మోగించారు. జాతీయ పతాక ప్రదర్శన,దేశభక్తి గీతాలతో కార్యక్రమం మరింత ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి సాకే ఓబులేసు, బిజెపి బత్తలపల్లి మండల అధ్యక్షుడు భాస్కర్,శ్రీ విజేత హై స్కూల్ కరస్పాండెంట్ వెంకట్రాముడు విజ్ఞాన భారతి హై స్కూల్ కరస్పాండెంట్ వెంకటకృష్ణ శ్రీ జ్యోతి హై స్కూల్ కరస్పాండెంట్ లక్ష్మీనారాయణ విద్యాధరి హై స్కూల్ కరస్పాండెంట్ లక్ష్మి, బిజెపి నాయకులు అంబటి సతీష్, ఆకులేటి వీరనారప్ప, సురేంద్ర నాయుడు, బిల్లే శ్రీనివాస్, జనసేన నాయకులు రవి, నాయకులు పాల్గొన్నారు.

---

## కాకినాడలో "అంజు కంటి హాస్పిటల్"లో ఆధునిక లేసిక్ మెషీన్ ప్రారంభించిన ఎంపీ సానా సతీష్ బాబు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ





అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలకు ధీటుగా ప్రపంచ స్థాయి కంటి శస్త్ర చికిత్స సాంకేతిక పరిజ్ఞానాన్ని కాకినాడలో ఏర్పాటు చేయడం అభినందనీయమని రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు అన్నారు. కాకినాడ గైగోలుపాడులో గల అంజు కంటి హాస్పిటల్లో నూతనంగా ఏర్పాటు చేసిన "ఆధునిక లేసిక్ మెషీన్" ను కాకినాడ రూరల్,సిటీ ఎమ్మెల్యేలు పంతం నానాజీ, వనమాడి వెంకటేశ్వరరావులతో కలిసి ఆయన ప్రారంభించారు. కాకినాడ రూరల్,సిటీ ఎమ్మెల్యేలు పంతం నానాజీ,వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ డాక్టర్ తేజ కంటి చూపు కొరకు అవగాహనా సదస్సులు,ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తూ పేదవారికి మందులు అందిస్తూ,ఆపరేషన్లు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఉభయ గోదావరి జిల్లా ప్రజలకు అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన కంటి వైద్యాన్ని అందుబాటులోకి డాక్టర్ తేజ తీసుకురావడం మనకు గర్వకారణమని తెలిపారు. అంజు కంటి హాస్పిటల్ ఫౌండర్ %డ%చైర్మన్ డాక్టర్ తేజ మాట్లాడుతూ కంటి లోపాలు ఉన్న వ్యక్తులకు కళ్లజోడు లేదా కాంటాక్ట్ లెన్స్ అవసరం లేకుండా ప్రపంచాన్ని చూసేందుకు లేసిక్ ఒక ఆధునిక మరియు సురక్షితమైన శస్త్ర చికిత్స అని,లేసిక్ శస్త్ర చికిత్సలో అత్యాధునిక లేజర్ సాంకేతికతను ఉపయోగించి కార్నియా ఆకారాన్ని కచ్చితత్వంలో మార్చి కంటి చూపు యొక్క సామర్థ్యాన్ని మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు. ఈ శస్త్రచికిత్స టచ్,నో పెయిన్,నో బ్లడ్,నో హాస్పిటలైజేషన్ మరియు త్వరితగతిన కోలుకోవడంలో రోగులకు సహాయపడుతుందని తెలిపారు. తమ హాస్పిటల్ కాకినాడలోనే కాకుండా ధర్మవరం, మామిడికుదురు, అమలాపురంలో అన్ని రకాలైన కంటి వైద్య సేవలు ఎన్ఎబిహెచ్ గుర్తింపుతో అందించడం జరుగుతుందని, తమ హాస్పిటల్ నందు ఎటువంటి నొప్పి,కుట్లు లేకుండా ఎటువంటి ఇంజక్షన్లు కంటికి ఇవ్వకుండా సుమారు 1,50,000 పైగా శుక్లము (కాటరాక్ట్) ఆపరేషన్లు మరియు 25,000 పైగా కంటి నరం (రెటీనా) ఆపరేషన్లను 100 శాతం సక్సెస్ రేటుతో పూర్తిచేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజు కంటి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ కాకర్లపూడి దేవి,ప్రొఫెసర్ డాక్టర్ వి.మురళీకృష్ణ,డాక్టర్ వై.సుధాకర్,డాక్టర్ సత్య శ్రీనివాస్,డాక్టర్ హిమజ,డాక్టర్ నజ్జీన్,డాక్టర్ అంజని, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ హరినాధ్ బాబు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## డిగ్రీ కళాశాల అధ్యాపకుల సమస్యలు పరిష్కారం కోరుతూ నిరసన ప్రదర్శన.

ప్రజాభూమి,బుట్టాయగూడెం



తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిగ్రీ కళాశాల అధ్యాపకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. బుట్టాయగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు సోమవారం భోజన విరామ సమయంలో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు నిరసన ప్రదర్శన చేశారు. ప్రభుత్వ అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని నినాదాలు ఇచ్చారు. వెంటనే అధ్యాపకుల బదిలీలు చేపట్టాలని, అధ్యాపకులకు రీడిజిగ్నేషన్ ఇవ్వాలని, ఎయిడెడ్ అధ్యాపకులను ప్రభుత్వంలో విలీనం చేసిన జీవో నెంబర్ 42 ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మణేంద్రరావుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిసి జిటిఏ జిల్లా అధ్యక్షుడు మర్రి వెంకటేశ్వరరావు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## సొసైటీ చైర్మన్ ఇస్తానని డైరెక్టర్ చేశారని ఆవేదన
### పదవి చేపట్టకుండా గాని రాజీనామా

ప్రజా భూమి, కామవరపుకోట



రాజకీయ విలువలు రోజురోజుకు దిగజారిపోతున్నాయని, కూటమిపొత్తిలో భాగంగా కామవరపుకోట సొసైటీని జనసేన పార్టీకి ఇస్తామని హామీ ఇచ్చి తీరా డైరెక్టర్ పదవితో సరిపెట్టుకోండి అని చెప్పా పెట్టకుండా ప్రకటించారు. దీంతో నియోజవర్గ ఇన్చార్జి మేక ఈశ్వరయ్య ఆదేశానుసారం రాజీనామా తోటకూర వెంకటరావు ప్రకటించారు. ఈ విషయం పైన జిల్లా ఇన్చార్జి మినిస్టర్ నాదేండ్ల మనోహర్ దృష్టికి, పార్టీ అధిష్టానాల దిష్టి కూడా తీసుకెళ్లినట్లు చెప్పారు.

నా పేరు తోటకూర వెంకటరావు మాది కామవరపుకోట మండలం ఈ స్టేడివెల్లి గ్రామపంచాయతీ శివారు నల్లగోపువారిగూడెం లో ఉంటాను. నేనా జనసేన పార్టీలో సభ్యత్వంపొంది ఉన్నాను. క్రియాశీలక సభ్యుడుగా కొనసాగుతున్నాను. కోట మండలంలో జనసేన పటిష్టంగా ఉంది అయినప్పటికీ టిడిపి అధినాయకత్వం జనసేన పార్టీని కూరలో కరివేపాకు లాగా తీసివేసిందినిన్న పార్టీ అధినాయకత్వం మదన పడుతుంది. కామవరపుకోట మండలంలోని కోపరేటివ్ సొసైటీలో నన్ను డైరెక్టర్గా నియమించారని ఉత్తర్వులు జారీ చేశారు. అయితే మా జనసేన పార్టీ అధిష్టానము మరియు చింతలపూడి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ మేక ఈశ్వరయ్య ఆదేశాల మేరకు నేను ఈ డైరెక్టర్ పదవికి రాజీనామా ఇచ్చుచున్నానని విలేకరుల సమక్షంలో రాజీనామా ప్రకటించారు. త్వరలో కామవరపుకోట మండలంలో పార్టీ అధిష్టానం మేరకు కార్యచరణ ప్రకటించిన ఉన్నట్లు చెప్పారు.

## టి.సి.ఐ.ఎల్. తో నన్నయ వర్సిటీ ఎంవోయూ

ప్రజా భూమి ప్రతినిధి
రాజమహేంద్రవరం



టెలికమ్యూనికేషన్స్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (టి.సి.ఐ.ఎల్) న్యూఢిల్లీ వారితో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. సోమవారం యూనివర్సిటీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన సమావేశంలో వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ అధ్యక్షతన రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి, టి.సి.ఐ.ఎల్. ప్రతినిధి ఆదిత్య ఎంవోయూ పత్రాలపై సంతకాలు చేసి పత్రాలు మార్చుకున్నారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్ (పిఎం ఉష) పథకంలో భాగంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసే ల్యాబ్స్ మరియు సాంకేతిక సహకారం నిమిత్తం టెలికమ్యూనికేషన్స్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (టి.సి.ఐ.ఎల్) వారితో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నామని అన్నారు. దీనిలో ప్రధానంగా డిజిటల్ కంటెంట్ అభివృద్ధి మరియు వ్యాప్తి చేస్తూ కనీసం 24 కోర్సులకు ఇ-కంటెంట్తో సహా అధిక-నాణ్యత డిజిటల్ అభ్యాస వనరులను రూపొందించడానికి మూక్( ఎం ఓ ఓ సి ) లెక్చర్ రికార్డింగ్ స్టూడియోను ఏర్పాటు చేయడానికి సహకరిస్తారని తెలిపారు. విశ్వవిద్యాలయంతో పాటు అనుబంధ కళాశాలల అధ్యాపకులకు నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి స్వయం ( ఎస్డబ్ల్యూఏ వై ఎ ఎం), మూక్( ఎం ఓ ఓ సి )ల వంటి జాతీయ వేదికల ద్వారా డెలివరీని సులభతరం చేయవచ్చునని అన్నారు. అలాగే స్మార్ట్ లెర్నింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ను ఏర్పాటు చేస్తారని చెప్పారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఇంటరాక్టివ్ బోర్డులు, కంప్యూటర్ ప్రయోగశాలలు మరియు హై-స్పీడ్ వైఫై కనెక్టివిటీతో స్మార్ట్ తరగతి గదులను ఏర్పాటు చేయడం, పాఠ్యాంశాలు మరియు సహ-పాఠ్యాంశాలను మెరుగుపరచడానికి మిశ్రమ అభ్యాసం, డిజిటల్ అక్షరాస్యత మరియు కంటెంట్ సృష్టిని ప్రోత్సహిస్తారని చెప్పారు. అధ్యాపకులు మరియు పరిశోధకుల సామర్థ్య నిర్మాణం, తాజా బోధనా విధానాలు మరియు విషయ-నిర్దిష్ట పురోగతిలో అధ్యాపకులు మరియు పరిశోధనా పండితులకు ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తారని తెలిపారు. సర్టిఫికెట్ మరియు డిప్లొమా ప్రోగ్రామ్లను ప్రవేశపెట్టడం మరియు అనుభవపూర్వక అభ్యాసం కోసం ఏ ఆర్ బై వి ఆర్ ప్రయోగశాలలు మరియు పరిశోధన వర్క్స్టేషన్లను ఏర్పాటు చేయడంలో సహకరిస్తారని చెప్పారు. అలాగే వ్యవస్థాపకత మరియు ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థ గా తీర్చిదిద్దేందుకు సహకరిస్తారని అన్నారు. స్టార్టప్లు, సాంకేతిక అభివృద్ధి మరియు ఆవిష్కరణలకు సామర్థ్యం ఉన్న విద్యార్థులను గుర్తించడం, ఎల్ ఓ టి ల్యాబ్లు, ఆక్వాపోనిక్స్ సిస్టమ్లు వంటి పరికరాలతో స్టార్టప్ ఇంక్యుబేషన్ మరియు సాంకేతిక అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడానికి టి.సి.ఐ.ఎల్ సహకారం ఉంటుందన్నారు. ప్రోటోటైప్ అభివృద్ధి, పేటెంట్ సృష్టి మరియు వ్యవస్థాపకతను ప్రోత్సహించడానికి పరిశ్రమ భాగస్వామ్యాలు మరియు ప్రత్యక్ష ప్రాజెక్టులను సులభతరం చేస్తారన్నారు. వీటితో పాటు ఫ్యూచరిస్టిక్ విద్యా కార్యక్రమాలు డేటా సైన్స్లో బీటెక్, పేటెంట్ సృష్టి మరియు వ్యవస్థాపకతను ప్రోత్సహించడానికి ఎఐ అండ్ ఎంఎల్ మరియు జియో-ఇన్ఫర్మేటిక్స్లో ఎమ్మెస్సీ వంటి ఎస్ టి ఈ యం-కేంద్రీకృత ప్రోగ్రామ్లను ప్రారంభించడానికి అవకాశం ఉంటుందన్నారు. అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ డిమాండ్లను తీర్చడానికి లైఫ్ సైన్సెస్, జియోసైన్సెస్, ఫుడ్ టెక్నాలజీ మరియు వ్యవసాయ శాస్త్రాలతో సహా విభాగాలలో ఎఐ, ఎం.ఎల్. అప్లికేషన్లను ఏకీకృతం చేయడానికి వీలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి, పి.ఎం. ఉషా కోఆర్డినేటర్ డా.కె.రమణేశ్వరి, ప్రాజెక్ట్ మోనటరింగ్ యూనిట్ కమిటీ మెంబర్స్ ఆచార్య కె. శ్రీరమేష్, ఆచార్య డి.జ్యోతిర్మయి, డా.వి.పెర్సిస్, డా.పి. విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.

## కృషి, పట్టుదలతో విజయాన్ని సాధించిన లక్ష్మీ లావణ్యకు కలెక్టర్ అభినందనలు
### సేవా కార్యక్రమాలు 'పి-4' లో భాగస్వామ్యంగా మారాలి
### - కలెక్టర్ పి. ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఏపీ అమరావతి ఓపెన్ స్కూల్ (సార్వత్రిక పీఠం) ద్వారా జారీ చేసిన ఉత్తీర్ణత ధ్రువపత్రాన్ని సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామానికి చెందిన దివ్యాంగురాలు ఆకుల లక్ష్మీ లావణ్యకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ, కృషి, పట్టుదల ఉంటే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని, దివ్యాంగురాలు ఆకుల లావణ్య లక్ష్మీ వంటి వారే ప్రత్యక్ష సాక్ష్యమని తెలిపారు. ఇటీవల జరిగిన 10వ తరగతి వార్షిక పరీక్షల్లో 500 మార్కులకు 345 మార్కులు (69 శాతం ) సాధించి మొదటి శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన ఆమె చదువును కొనసాగించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రోత్సహించారు. ఆమెకు ప్రభుత్వం ద్వారా ప్రతినెలా ?15,000 పెన్షన్ అందిస్తున్నట్లు వివరించారు. మానవతా దృక్పథంతో ఆకుల లావణ్య లక్ష్మీకు సహకారం అందించడం ఆదర్శనీయమని కలెక్టర్ అభినందించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షించిన 'పి-4' కార్యక్రమంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు ప్రధాన పాత్ర పోషించాలన్నారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కే.ఎస్. జవహర్, జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, డి.ఈ.ఓ. కే. వాసుదేవరావు తనకు అన్ని విధాల అండగా నిలిచి, ప్రోత్సాహం అందించడం జరిగిందని, వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు లక్ష్మీ లావణ్య అన్నారు. ఈ సందర్భంలో స్థానిక నాయకులు బూరుగుపల్లి రాఘవులు, ఆటో డ్రైవర్ రేలంగి సత్యనారాయణ పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి.

**అర్జీల పరిష్కారంలో అలసత్వం సహించేది లేదు.**
**పిజిఆర్ యస్ లో అందిన అర్జీలు 268.**
**జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...**

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక సంబంధించి జిల్లా అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేసి త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆదేశించారు. ఏలూరు కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరరు కె.వెట్రిసెల్వితో పాటు జిల్లా జాయింటు కలెక్టరు పి.ధాత్రిరెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు,ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్,యస్ డిసి కె.భాస్కర్,జెడ్పీ సిఈవో యం.శ్రీహరి,డీఆర్డీఏ పీడీ ఆర్.విజయరాజు,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ యం.ముక్కంటి,సర్వే ఏడి అన్సారీ,మున్సిపల్ కార్పొరేషన్ కమీషనరు భాను ప్రతాప్ లు అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఈ రోజు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు నుండి 268 ఫిర్యాదులను స్వీకరించడం జరిగింద న్నారు. ఫిర్యాదులు పరిష్కారంలో సంబంధిత శాఖల అధికారులు లాగిన్ లో పూర్తిస్థాయిలో పరిజ్ఞానాన్ని అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. అర్జీదార్ల సమస్యల పరిష్కారంలో క్షేత్రస్థాయిలోకి వెళ్ళి పరిశీలన చేయాలన్నారు. మండల, డివిజన్ స్థాయిలో స్వీకరించబడిన ఫిర్యాదుల పరిష్కారంలో సరైన జవాబు దారితనంతో ఉండాలి అన్నారు.పరిష్కరించిన అనంతరం సంబంధిత జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చి వారు ధృవీకరించ బడిన అనంతరం ఫిర్యాదులను ముగించాలని అధికారులకు సూచించారు. అలా చేయడం వలన సంబంధిత శాఖల అధికారులకు మండల స్థాయిలో జరిగే ఫిర్యాదులపై పూర్తి అవగాహన, వారు ఇచ్చిన ఎండార్స్మెంటుపై క్వాలిటీ తెలుస్తుందని అన్నారు. అర్జీలు పరిష్కారంలో నాణ్యత కనబరచాలని అన్నారు.అర్జీలు రీఓపెన్ లేకుండా శ్రద్ధ వహించాలని అన్నారు.అర్జీల పరిష్కారంలో ఎటువంటి అలసత్వం వహించిన సహించేది లేదని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,జిల్లా కలెక్టరేటు సిబ్బంది, పాల్గొన్నారు.

## మద్యానికి బానిసైన భర్తలతో ప్రాణహాని ఉంది: బెల్ట్ షాపులను రద్దు చేయండి

**200 కుటుంబాలకు మూడు బెల్ట్ షాపులు**
**మద్యం బెల్ట్ షాపులు తొలగించాలని మహిళలు ఆందోళన**
**సర్పంచ్ - సోయం కాంతమ్మ**

ప్రజాభూమి, జీలుగుమిల్లి



మద్యానికి బానిసైన భర్తలతో ఏ సమయాన ఏం జరుగుతుందో అని భయాందోళన చెందుతున్నామని మద్యం బెల్ షాపులను తక్షణమే తొలగించాలని సర్పంచి సోయం కాంతమ్మ మహిళలు డిమాండ్ చేశారు. పి రాజవరం గ్రామంలో బెల్ట్ షాపులను తొలగించాలని మహిళలు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామంలో ఎస్సీలు ఎస్టీలు సుమారు 200 కుటుంబాలు ఉండగా మూడు మద్యం బెల్ట్ షాపులను ఏర్పాటు చేసి 24 గంటలు మద్యం విక్రయించడంతో గ్రామంలో ఉన్న మగవారు మద్యానికి బానిసలైపోయారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. అతిగా మద్యం సేవించడంతో కుటుంబాలన్నీ చిన్నాభిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు అంతా కూలీనాలీ చేసుకుని తెచ్చుకున్న డబ్బులను మగవారు దౌర్జన్యంగా లాక్కొని మద్యాన్ని తాగుతున్నారని వాపోతున్నారు. అతిగా మద్యం తాగి వచ్చిన భర్తను మందలిస్తే చంపడానికి ప్రయత్నిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఒక యువకుడు మద్యానికి బానిసై మరణిస్తే గ్రామమంతా ఆందోళన చేయడంతో రెండు రోజులు మాత్రమే బెల్ట్ షాపులను మూసివేసారని పేర్కొన్నారు. అంతేకాకుండా గత వారం రోజుల క్రితం మద్యానికి బానిసైన భర్త తన భార్యను కత్తితో నరికేశాడు స్థానికులంతా సకాలంలో స్పందించడంతో ప్రాణాపాయం నుంచి ఆ మహిళ బయటపడింది. ఆ మహిళను హత్యాయత్నం చేసిన భర్త పరారీ కావడం కుటుంబ బాధ్యతను ఆమె ఎలా మోస్తుందంటూ ఆ వ ు ఎ ి ా ళ ు ల ు ప్రశ్నిస్తున్నారు. 200 మంది జనాభా ఉన్న గ్రామంలో మూడు బెల్ట్ షాపులు 24 గంటలు నిర్వహిస్తుంటే అధికారులు కన్నెత్తిన చూడడం లేదని ఆరోపించారు. కోట బియ్యం నెలలో 15 రోజులు మాత్రమే, షాపు తెరిచేది 10 ఇంటికాడ నుంచి 12:00 కి, సాయంత్రం రెండు నుంచి ఆరింటికి, బెల్ట్ షాప్ మాత్రం ఏ నిర్విరామంగా 24 గంటలు పని చేస్తున్నాయి. బెల్టు షాపు నిర్వాహకులను మూసివేయాలని తామంతా ఆందోళన చేస్తే ఉన్నతాధికారులకు మామూలు ఇస్తున్నాం, రాజకీయ నాయకులు అండదండలు పుష్కలంగా ఉన్నాయి. మీదిక్కున చోట చెప్పుకోండి అంటూ తమపై దౌర్జన్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సోయం కాంతమ్మ, కంగాల నాగమణి, మొలుగుమాటి నాగమణి, తాటి రాధా, సోడెం అరుణ, తాటి సుధారాణి, తాటి నాగమణి, తదితర మహిళలకు పాల్గొన్నారు.

## నిర్వాసిత గ్రామలలో పర్యటించనున్న సిపిఎం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ పక్ష నేత

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



ఆగస్టు 16,17 తేదీలలో పోలవరం నిర్వాసిత గ్రామలలో, కాలనీలలో సీపీఎం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి యం.ఏ. బేబీ, సిపిఎం రాజ్యసభ పక్ష నేత జాన్ బ్రిటస్ పర్యటను జయప్రదం చేయలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె. లోకనాధం పిలుపునిచ్చారు. సోమవారం రేఖపల్లిలో మర్లపాటి. నాగేశ్వరరావు అధ్యక్షాతన జరిగిన పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 16,17 తేదీలలో సిపిఎం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ పక్ష నేత, ఎం ఏ బేబీ, జాన్ బ్రిటస్ లు పోలవరం నిర్వాసిత గ్రామంలో, కాలనీలలో ఉన్న సమస్యలు తెలుసుకోవడం కోసం, రానున్న కాలంలో పోలవరం సమస్యపై జాతీయ స్థాయిలో తీసుకెళ్లడం కోసం వారి సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకోవడం కోసం 16వ తారీఖున దేవీపట్నం మండలంలో, 17 తేదీన వి. ఆర్. పురం, కూనవరం, ఎటపాక, చింతూరు, మండలాల్లో పర్యటిస్తారని ఈ కార్యక్రమాన్ని నిర్వసితులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన. కిరణ్, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం.రాజు, జిల్లా కమిటీ సభ్యులు మేకల. నాగేశ్వరరావు, పులి. సంతోష్, ఐ. వి. సీతారామయ్య, సురేష్, నాగమణి, చిన్నబాబు, పాల్గొన్నారు.

## ముగిసిన ముత్యాలమ్మ జాతర

ప్రజాభూమి,విఆర్ పురం





గత గురువారం రోజున విఆర్ పురం గ్రామంలో ప్రారంభమైన ముత్యాలమ్మ జాతర సోమవారం జరిగిన బండి కొలుపులతో జాతర ముగిసింది. జరిగిన ఈ జాతరకు గ్రామంలోని ఒక్కో తలకు రెండు వందల రూపాయలు చప్పున ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మంది డబ్బులు చందాలు వేసుకొని ఈ జాతరను చేశారు. గురువారం మొదటి రోజు ముత్యాలమ్మ గద్దె దగ్గర దేవరలు, సన్నాయి మేళాలు, మాదిగ డప్పులతో కొలుపు చేసి అమ్మవారికి దూపదీప నైవేద్యాలను సమర్పించి, ఇంటింటికి కావిడలతో చల్ల బాణాలు తీసుకొని వెళ్లి చల్ల అన్నమును సేకరించి, గ్రామానికి ఊరుచివర ఊరిలోకి దుష్ట శక్తులు రాకుండా పూజలు చేసి, తీసుకువెళ్ళిన చల్లబాణలను దుష్ట శక్తులు లకు సమర్పించారు. అనంతరం రాత్రి ముత్యాలమ్మ గద్దె వద్ద దేవరలు జాతర నిర్వహించారు, ఈవిధంగా మూడు రోజులపాటు నిర్వహించారు. నాలుగోవ రోజు ముత్యాలమ్మ గద్దె వద్ద జండాను ప్రతిష్టించి కొలుపు నిర్వహించి, మాలచమ్మ బండి నీ పొద్దుపోయిన తరువాత గద్దె వద్దకు తీసుకు వచ్చి ఆ బండిలో రొట్టెలు, వడపప్పు బెల్లంలను భక్తులు వేసి మాలచ్చమ్మ బండి కి మొక్కలు మొక్కి తెల్లవారులు జాతరను నిర్వహించారు. ఐదోవరోజు భక్తులు ముత్యాలమ్మకు, మాలచ్చమ్మ బండి కి దూప దీప నైవేద్యాలను, కోళ్లను, మేకలను నైవేద్యంగా సమర్పించి, అనంతరం గ్రామంలోని అందరూ మాలచ్చమ్మ బండి నీ ఊరుచివర వరకూ ఊరేగింపుగా తీసుకొని వెళ్లి పూజలు చేసి వదిలి వచ్చారు. ఈ విధంగా ఐదు రోజుల పాటు జాతరను భక్తులు అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఆఖరిరోజు బండి కొలువులకు చుట్టలు, స్నేహితులను పిలిచి విందు భోజనాలతో సత్కరించి వారిని సంతోషాన్ని వ్యక్తం చేస్తూ జాతరను వైభవంగా నిర్వహించారు.

## పచ్చదనం పెంపునకు ప్రతిన బూనుదాం
### మొక్కలు నాటడం, పరిరక్షించడం మనందరి బాధ్యత
### కలెక్టర్ పి. ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం





మొక్కలను పెంచి పచ్చదనాన్ని పరిరక్షణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతగా స్వీకరించాలని జిల్లా కలెక్టర్, నగర కమిషనర్ (ఎఫ్.ఎ .సి ) పి. ప్రశాంతి అన్నారు.సోమవారం స్థానిక ఆర్ %ఉ% బి కార్యాలయం వద్ద జీటీ రోడ్డు స్థలంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, పచ్చదనం పరిఢవిల్లితేనే మానవాళి మనగడ సాధ్యమవుతుందన్న విషయాన్ని బాధ్యతగల పౌరులందరూ గ్రహించాలన్నారు. చెట్ల పెంపకంతో కాలుష్యం తగ్గుతుందని, ప్రకృతి వైపరీత్యాలను సైతం నివారించ వచ్చని తెలిపారు. వాతావరణ సమతుల్యతను కాపాడి, జీవ వైవిధ్యాన్ని పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఒక మొక్కను దత్తత తీసుకోవాలని పిలుపు నిచ్చారు. అన్ని రకాల రహదారులు, విద్యాసంస్థలు, పారిశ్రామిక సంస్థలు, ఆస్పత్రులు, ప్రభుత్వ కార్యాలయాల్లో విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు పర్యావరణ పరిరక్షణలో ప్రజలను భాగస్వాములను చేసేలా అవగాహన కల్పించాలన్నారు. మొక్కలను నాటి వదిలేయకుండా వాటిని పరిరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని స్పష్టం చేశారు. అకిరా మియావాకి పద్ధతిపై దృష్టి సారించాలి "అకిరా మియావాకి" పద్ధతిలో మొక్కలు నాటడం ద్వారా తక్కువ స్థలంలో దట్టమైన చిట్టడవిని సృష్టించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పద్ధతిలో మొక్కలు నాటడంపై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించి, నగరంలో ఈ పథకం విజయవంతం చేయాలని సూచించారు. ప్రజలలో పర్యావరణ చైతన్యం పెంపొందించి, మొక్కల పరిరక్షణను జీవిత భాగంగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సైతం ఈ కార్యక్రమంలో ముందుండి బాధ్యతగా పాల్గొనాలని ఆమె కోరారు. నగరాన్ని పర్యావరణ హితం కలిగిన నగరంగా తీర్చి దిద్దే క్రమంలో అడుగులు వేస్తున్నట్లు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ శైలజవల్లి, ఈఈ మదర్సా అలీ, ఏడిహెచ్ స్వాతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మండల బిజెపి అధ్యక్షుడు శరకణం రాజబాబు ఆధ్వర్యంలో హర్ ఘర్కి తిరంగా కార్యక్రమం

### ముఖ్యఅతిథిగా నియోజకవర్గ బిజెపి కన్వీనర్ దాట్ల కృష్ణ వర్మ



ప్రజా భూమి కిర్లంపూడి,

కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు ఆదేశాలతో జగ్గంపేట బిజెపి ఇంచార్జి, కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల కృష్ణ వర్మ ముఖ్య అతిథిగా కిర్లంపూడి మండలం బిజెపి అధ్యక్షుడు శరకణం రాజబాబు ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా అభినయ కార్యక్రమంలో భాగంగా ఉదయం 10 గంటలకు కిర్లంపూడి విజ్ఞాన భారతి స్కూల్ నుండి కిర్లంపూడి సెంటర్ వరకు జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కిర్లంపూడి మండల ఎంపీటీసీల సమైక్య అధ్యక్షుడు,బిజెపి నాయకులు అల్లు శివరామకృష్ణ,బిజెపి ప్రధాన కార్యదర్శి ఐవివి సత్యనారాయణ,ఉపాధ్యక్షుడు బోవనగిరి కాశీ విశ్వనాథం, దొడ్డ అప్పారావు,పూర్వ అధ్యక్షులు యడాలి రాంబాబు,పెంటకోట సత్యనారాయణ, అతికంశెట్టి సత్యనారాయణ,యల్లపు సూర్యనారాయణ,రాసంశెట్టి రాజా,జలసూత్రపు శ్రీను, విజ్ఞాన భారతి స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీను,విద్యార్థిని విద్యార్థులు,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి , ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్, సాన సతీష్ ఫౌండేషన్ సహాయం

### స్థల పరిశీలన చేసిన ఫౌండేషన్ ప్రతినిధులు, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



ప్రజా భూమి జగ్గంపేట

స్థానిక గోకవరం రోడ్డులోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల, కాపు కళ్యాణ మండపం, వద్దగల ఖాళీ ప్రదేశాలలో రెండు చోట్ల స్టేడియాల నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, సాన సతీష్ ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ , ఇంజనీరింగ్ అధికారులు ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ జగ్గంపేటలో ఇండోర్ స్టేడియం కి మిగిలి ఉన్న పనులకు, పక్కనే ఉన్న స్థలంలో క్రికెట్ స్టేడియం, మరొక స్థలంలో మరో స్టేడియం నిర్మాణానికి సహాయం అందించవలసిందిగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ ని కలవడం జరిగిందని ఆయన వెంటనే స్పందించి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్, సానా సతీష్ ఫౌండేషన్ సహాయంతో నిర్మాణాలు చేపట్టిన ఈరోజు ప్రతినిధులు వచ్చి పరిశీలించారని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో ఈ నిర్మాణం చేపట్టి తొందరలోనే ప్రజలకు అంకితం చేయడం జరుగుతుందని నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, పాంద్రంగి రాంబాబు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి సర్వసిద్ధి లక్ష్మణరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు రాయి సాయి, కోడూరి రమేష్, డి ఈ ఉమాశంకర్, జేఈ నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

## సత్య సాయి బాబా డ్రింకింగ్ వాటర్ కార్మికుల సమస్యలపై, అధికారులు, కార్మికులతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



ప్రజా భూమి జగ్గంపేట

సత్య సాయి బాబా డ్రింకింగ్ వాటర్ కార్మికులు గత 20 నెలలుగా జీతాలు లేక నిరవధిక సమ్మె చేయడంతో జగ్గంపేట నియోజకవర్గం లోని గోకవరం మండలం, రాజనగరం నియోజకవర్గం లోని కోరుకొండ, రాజానగరం మండలాలకు త్రాగునీరు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దృష్టికి రావడంతో సోమవారం జగ్గంపేట రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జిల్లా పరిషత్ సీఈవో, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ, డి ఈ, జేఈ, కాంట్రాక్టర్, కార్మికులతో కలిసి సమావేశం నిర్వహించారు. కార్మికులకు తక్షణం 50 శాతం జీతాలు చెల్లించాలని వెంటనే విధుల్లోకి తీసుకుని ఈ రోజు నుండి సత్యసాయిబాబా డ్రింకింగ్ వాటర్ ప్రజలకు అందించాలని ఎమ్మెల్యే ఆదేశించి సమస్యను పరిష్కరించారు. గత కొద్దికాలంగా త్రాగునీరు లేక ఇబ్బంది గురవుతున్న గోకవరం, కోరుకొండ, రాజానగరం ప్రజలు సమస్య పరిష్కారమైందని తెలిసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కాంట్రాక్టర్, సత్య సాయి బాబా డ్రింకింగ్ వాటర్ కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా టివి 5 రిపోర్టర్ సుధాకర్ జన్మదిన వేడుకలు



ప్రజా భూమి జగ్గంపేట

కాకినాడ జిల్లా జగ్గంపేటలో టివి5 రిపోర్టర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ హాజరై కేకులు కట్ చేసి, స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ ను శాలువాతో సత్కరించారు. ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని,మీడియా రంగంలో మరింత అభివృద్ధి చెంది ఉన్నత సాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు,రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(అథవాలే ) సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ పులి ప్రసాద్,జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి జుత్తుక నాగేశ్వరరావు, జగ్గంపేట నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## వాడపల్లి ఆలయానికి రూ.12లక్షల విలువైన బ్యాటరీ కార్ల అందజేత

ప్రజాభూమి ప్రతినిధి వాడపల్లి

కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం జె ఎస్ ఎన్ రాజు కన్స్ట్రక్షన్స్ వారు రూ. 12 లక్షల విలువైన బ్యాటరీ కార్లను ఆలయానికి సోమవారం బహుకరించారు. ఈనెల 15వ తేదీన ఈ వాహనాలను ప్రారంభించడం జరుగుతుందని దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు. దాతలను ఆయన అభినందించారు.



## ఏలేశ్వరం నగర పంచాయతీ కమిషనర్ సత్యనారాయణన్ని వెంటనే సస్పెండ్ చేయాలి

**సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం (188 జీవో ప్రకారం) ప్రభుత్వ భూములు చెరువులు ఆక్రమించిన వారిపై తగు చర్య తీసుకుని వెంటనే వాటిని తొలగించాలి కాకినాడ జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన సిపిఐ ఎంఎల్ వినోదు మిశ్రా పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు..**



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

ఏలేశ్వరం లోని ప్రభుత్వ భూములను చెరువులను ఆక్రమించి బిల్డింగులు కడతా ఉంటే పట్టించుకోకుండా హైకోర్టు ఆర్డర్ నిధిక్కరిస్తున్న నగర పంచాయతీ కమిషనర్ ఎమ్. సత్యనారాయణ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం సి.పి.ఎం.ఎల్ వినోద్ మిశ్రా పార్టీ ఆధ్వర్యంలో మహా ధర్నా కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ సందర్భంగాసి.పి.ఐ (ఎం.ఎల్) వినోద్ మిశ్రా రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు ధర్నా ఉద్దేశించి మాట్లాడుతూ కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం కేంద్రం మైన ఏలేశ్వరం నగర పంచాయతీ లో 20 వ వార్డులో ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్.92/1 లో 10.సెంట్లు తంగేటి వీరబాబు అనే వ్యాపారి ఆక్రమించి బిల్డింగు నిర్మాణం చేపట్టాడు. హైకోర్టు ఆర్డర్ నిలుపుదల చేయమని ఉన్నప్పటికీ ఏలేశ్వరం నగర పంచాయతీ కమిషనర్ ఎమ్. సత్యనారాయణ కోర్టు దిక్కర్నకు పాల్పడ్డారు. నగర పంచాయతీ కమిషనర్ కి ఎటువంటి పర్మిషన్లు లేవని ప్రభుత్వనికి చెందిన కొంత భూమి అనగా 10 సెంట్లు భూమి ని ఆక్రమించి బిల్డింగ్ నిర్మాణం చేపట్టిన తంగేటి వీరబాబు పై చర్యలు తీసుకోవాలని ఏపీ హైకోర్టు వారు డబ్ల్యు. ఆర్ ఐ టి పిడిషన్..నెంబర్ .:16795/2025 ఆర్డర్ ఇచ్చినప్పటికీ దాని పై కమిషనర్ తగు చర్య లు తీసుకోకుండా కోర్టు ధిక్కరణ చేసారని ఆరోపిస్తూ కమిషనర్ను వెంటనే సస్పెండ్ చేయాలని సీపీఐ (ఎంఎల్) వినోద్ మిశ్రా రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు డిమాండ్ చేసారు. అలాగే.ఏలేశ్వరం నగర పంచాయితీకి ఎదురుగా నరసరాజు ప్రభుత్వ చెరువు సర్వే నెంబర్ 343లో ఉన్న రెండు ఎకరాల 78 సెంట్లు చెరువుని ఆక్రమించి అధికార టీ డి పి పార్టీ నాయకులు వ్యాపారస్తులు చెరువు చుట్టూ భవనాలు నిర్మాణం చేపట్టారు . నగర పంచాయతీ కమిషనర్ తో లాలూచీ పడి ప్రభుత్వ భూములు, చెరువు లు ఆక్రమణకు గురి అవుతా ఉంటే తన సొంత లాభాల కోసం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తూ ఆక్రమణకు గురవుతున్న వాటిపై కోర్టు వారి ఇచ్చిన తీర్పులను ధిక్కరిస్తూ దేశ ఉన్నత న్యాయ స్థానం అయిన సుప్రీంకోర్టు జీవో 188 ప్రకారం ప్రభుత్వ భూములు చెరువుల కబ్జా అవ్వకూడదని హైకోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం కమిషనర్ కి గుర్తు చేసినా పట్టించు కోలేదని ఆయన ఆరోపించారు. చట్టాన్ని ఉల్లంఘిస్తున్న కమిషనర్ పై తగు చర్యలు తీసుకుని కలెక్టర్ ఏలేశ్వరం నగర కమిషనర్ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం కాకినాడ జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం వద్ద మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ మహిళా సంఘం జిల్లా నాయకురాలు గండేటి నాగమణి. గుమ్మడి పాదాలమ్మ కందుల వరలక్ష్మి ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి ఆనందపాల్ ఆదివాసి గిరిజన సంఘం రంపచోడవరం డివిజన్ నాయకులు నాగులపల్లి అర్జునుడు. సోమల కోసల వల్లి కొండలరావు బొండు వీరబాబు. కందుల కృపా ప్రసాద్ నాగులపల్లి సంకురు. దొమ్మేటి లక్ష్మి తిరుమల అజ్జమ్మ తదితరులు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ధర్నా అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ కి ఫిర్యాదు అందజేశామన్నారు.

## ఉమెన్ టాయిలెట్స్ నిర్మాణ పనులను పరిశీలించిన స్కూల్ ఏఎంసీ చైర్మన్ అండ్ వైస్ చైర్మన్





ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో ఆర్ఆర్బీ హెచ్ ఆర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో నేషనల్ ఇండియా వారి సౌజన్య నిర్మితమవుతున్న ఉమెన్ టాయిలెట్స్ నిర్మాణ పనులను పరిశీలించిన ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ గవర్నమెంట్ హైస్కూలు చైర్మన్ సూర్య భవాని కుమారి. వైస్ చైర్మన్ స్కూల్లో ఉన్న క్లాసులు విజిట్ చేస్తూ చైర్మన్ సూర్యకుమారి మాట్లాడుతూ విద్యార్థుల్ని బాగా చదువుతున్నారా మాస్టారు పాఠాలు కూడా చెప్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా స్కూల్ యొక్క విద్యార్థుల పట్ల బాగా చదువుకోవాలి మంచి ప్రయోజకులు అవ్వాలని చెప్పేసి చైర్మన్ సూర్య భవాని కుమారిపిల్లలకు సూచనలు ఇచ్చారు. వైస్ చైర్మన్ సూర్య కుమారి మాట్లాడుతూ చెడు వ్యసనాలకి బానిస వద్దని మీ తల్లిదండ్రులు చెప్పినట్టు పాఠశాల ఉపాధ్యాయులు చెప్పినట్టు వినాలని చెప్పారుడొక్కా సీతమ్మ పేరుతో ప్రవేశపెట్టిన మధ్యాహ్నం భోజనములో స్కూలు పిల్లలతో భోజనం చేస్తూ భోజనాలు ఎలా ఉన్నాయి అని స్కూల్ పిల్లలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో. పాఠశాల హెచ్ఎం రామకృష్ణ పాఠశాల సిబ్బంది.

## జగ్గంపేటలో ప్రభుత్వ ఐ.టి.ఐ కాలేజ్ నిర్మాణం చేపట్టాలి.:పి డి ఎస్ యు (విజృంభణ) డిమాండ్.





ప్రజాభూమిజగ్గంపేట

కాకినాడ జిల్లా జగ్గంపేటలో ప్రభుత్వ ఐటిఐ కాలేజ్ నిర్మాణం తక్షణం చేపట్టాలని డిమాండ్ సోమవారం నాడు చేస్తూ జగ్గంపేట సెంటర్ నుండి స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి ,ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి, ఎమ్మార్వో గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు విజృంభణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కడితి సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఐటిఐ కాలేజ్ కొరకు 2018లో అప్పటి ఎమ్మెల్యేగా ఉన్న జ్యోతుల నెహ్రూ గారు చొరవతో నారా చంద్రబాబునాయుడు ని రప్పించి పోలవరం కాలువ గట్టుమీద డిగ్రీ కాలేజ్, కాపు కళ్యాణ మండపం, స్టేడియం, క్రిస్టియన్ కళ్యాణమండపం, ఐటిఐ కాలేజీకి శంకుస్థాపనలు చేయించారని ఆయన తెలిపారు. కానీ డిగ్రీ కాలేజ్, కాపు కళ్యాణ మండపం, స్టేడియం, క్రిస్టియన్ కళ్యాణ మండపాలు పూర్తి అయినవి. కాని ఐటిఐ కాలేజ్ నిర్మాణం చేపట్టలేదని ఆయన తెలిపారు. టీడీపీ ప్రభుత్వం మారిన తర్వాత వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కానీ ఈ ఐ టి ఐ కాలేజ్ నిర్మాణం పట్టించుకోలేదని ఆయన విమర్శించారు .ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరంన్నర అవుతున్న గాని నిర్మాణ పనులు చేపట్టలేదని ఆయన విమర్శించారు.ప్రస్తుతం ఐటిఐ కాలేజ్ స్థానిక ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాల ప్రాంగణంలో నడిపిస్తున్నారని అక్కడ చాలీచాలని రూముల్లో, సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతూ విద్యార్థులు చదువులు కొనసాగిస్తున్నారని ఆయన తెలిపారు. పోలవరం కాలువ గట్టుమీద అప్పటి కలెక్టర్,ఎమ్మార్వో ఐటిఐ కాలేజీకి నాలుగు ఎకరాల కేటాయించారని, ఆ కేటాయించిన భూమిలో కొంతమంది మట్టి మాఫియా గ్రావెల్ ,మట్టి బయటకు తరలించిపోయారని ఆయన తెలిపారు. సుమారు ఈ కాలేజీ నిర్మాణం కోసం 12 కోట్లు రూపాయల ఎస్టిమేషన్ వేయడం కూడా జరిగిందని ఆయన తెలిపారు. ఇకనైనా కూటమి ప్రభుత్వ ప్రజా ప్రతినిధి వారు, అలాగే జగ్గంపేటలో ఉంటున్న స్థానికులు ,పెద్దలు స్పందించి ప్రభుత్వ ఐటిఐ కాలేజ్ నిర్మాణం కొరకు చొరవ చూపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తమ సమస్యలను పరిష్కరించాలి

### ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు వినతిపత్రం అందజేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు



ప్రజా భూమి జగ్గంపేట

స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కాకినాడ జిల్లా తెలుగు నాడు వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు యల్లపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘ సభ్యులందరూ కలిసి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ని కలిసి వైద్యారోగ్య శాఖలోని క్షేత్రస్థాయిలో సిబ్బంది , ఏఎన్ఎం లు ఎఫ్ ఆర్ ఎస్ వల్ల పడుతున్న ఇబ్బందులు తెలియజేసి దాని నుంచి తప్పించవలసిందిగా కోరుచున్నాము. అని సచివాలయం లో ఏఎన్ఎం ల కు వైద్యారోగ్య శాఖ విధులు కాకుండా మిగతా శాఖ ల విధులు నుండి తప్పించవలసిందిగా కోరుచున్నాము అని తెలియజేశారు. అలాగే సెకండ్ ఏఎన్ఎం లు చాలా కాలం నుండి జీతాలు పెంచకుండానే పనిచేస్తున్నారు కాబట్టి వాళ్లకి జీతాలు పెంచవలసిందిగా కోరుచున్నాము. అని ఎమ్మెల్యే కి తెలియజేశారు. చాలా మంది ఏఎన్ఎంలు, జీఎన్ఎమ్ (స్టాఫ్ నర్స్) ట్రైనింగ్ అయ్యి ఉన్నారు .వాళ్ళకి స్టాఫ్ నర్సులుగా ప్రమోషన్ ఇప్పించవలసిందిగా కోరుచున్నాం. కావున ఈ విషయాలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లవలసిందిగా శాసనసభ్యులను కోరి వినతిపత్రం అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వై శ్రీనివాసరావు,కార్యవర్గ సభ్యులు, కే శ్రీనివాస్ , రాజా, ప్రకాష్, వై శ్రీను, ఎస్ కే వి డి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

### ఈ వారం అన్న క్యాంటీన్ దాత జగ్గంపేటకు చెందిన కీర్తి శేషులు నేదురి శ్రీనివాస్ శాంతి దంపతులు జ్ఞాపకార్థం



ప్రజా భూమి జగ్గంపేట

స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత నాలుగు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు జగ్గంపేట కు చెందిన కీర్తిశేషులు నేదూరి శ్రీనివాస్ శాంతి దంపతులు జ్ఞాపకార్థం వారి కుమారులు వీరబాబు, సతీష్ ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ కు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై అన్నా క్యాంటీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అభివృద్ధి కమిటీ సభ్యులు మారిశెట్టి భద్రం మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు రద్దు చేయడంతో ప్రతిపక్షంలో ఉండి కూడా తెలుగుదేశం ఎక్కడికి అక్కడ టిడిపి నాయకులు కార్యకర్తల సహకారంతో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా జగ్గంపేటలో కూడా గత నాలుగు సంవత్సరాలుగా అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని ఈరోజు మా సోదరులు, టిడిపి నాయకులు స్వర్గీయ నేదూరి శ్రీనివాస్ శాంతి దంపతుల కుమారులు వీరబాబు, సతీష్ అన్నా క్యాంటీన్లో అన్నదానం ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్ వి ఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, టౌన్ టిడిపి అధ్యక్షులు పాంద్రంగి రాంబాబు, మాధవరపు సూరిబాబు, వేములకొండ జోగారావు, దేగల సత్తిబాబు, సాంబతుల చంద్రశేఖర్, రెడ్డి సుబ్బారావు, పలివెల యేసు రాజు, పుర్రె వీరబాబు పాల్గొన్నారు.



ప్రజాభూమి
రాజమహేంద్రవరం

## మస్కట్ దేశంలో చిత్రహించలకు గురైన మహిళ కోనసీమకు రాక నోడల్ అధికారి కొత్త మాధవి



ప్రజాభూమి అమలాపురం

మస్కట్ దేశంలో చిత్ర హింసలు పడుతున్న మహిళను ఇండియాకు రప్పించిన కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ మస్కట్ లో చిత్రహించలు పడుతున్న తన భార్యను ఇండియాకు రప్పించాలని కొత్తపేట గ్రామానికి చెందిన సాక చంటి కలెక్టర్ కార్యాలయంలో గల కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ నందు ఫిర్యాదు చేయగా తక్షణమే స్పందించిన కేసీఎం సిబ్బందిజిల్లా కలెక్టర్ ఆదేశాలతో సాక మరియమ్మను ఇండియాకు రప్పించడం జరి గిందని డిఆర్ఓ మరియు కేంద్రం నోడల్ అధికారి కొత్త మాధవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాక చంటి తన ఇద్దరు బిడ్డల చదువులకు ఆర్థిక స్థోమ త లేని కారణంగా తన భార్యను విదేశాలకు పంపి తన బిడ్డలను బాగా చది వించుకోవా లనుకున్నాడనీ అయితే కోటిప ల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పరిచయమై కొంత సొమ్ము ఇచ్చి నీ భార్యను నేను విదేశా లకు పంపిస్తాననీ నమ్మబలికి 2025 జూన్ మూడో తేదీన హైదరాబాదు నుండి మస్కట్ దేశానికి విమానం ఎక్కించాడ న్నారు .మస్కట్ దేశంలో మొదటి ఒక ఇంట్లో తర్వాత వేరొక ఇంటిలో పనికి మార్చారనీ ఆ ఇంటి నందు సరైన భోజన వసతి లేకపోవడం శారీరకంగా మానసికంగా ఇబ్బం దులకు గురి చేస్తూ సాక మరి యమ్మను పనిచేయించే వారనీ ఫోన్ కూడా అందుబాటులో ఉంచేవారు కాదని తన భర్త వాపోయాడనీ తన ఆరోగ్యం క్షీణిస్తుందని అక్కడ ఉంటే చనిపోయే అవకాశం ఉందని తన భార్యను ఇండియాకు క్షేమంగా తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ కి కేసీఎం సెంటర్ ద్వారా ఫిర్యాదు చేసా దన్నారు. ఫిర్యాదు అందుకున్న కేసీఎం సెంటర్ సిబ్బంది వెంటనే స్పందించిమస్కట్ దేశానికి పంపిన ఏజెంట్ను పిలిపించి కోన సీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ నందు ఇరుపక్షాల వారిని కూ ర్చోబెట్టి సంప్రదింపులు జరిపి వెంటనే సాక మరియమ్మను ఇండియాకు తీసుకురావడం జరిగిందని నోడల్ అధికారి డి ఆర్ ఒ కొత్త మాధవి మరియు సమన్వయ అధికారి జి రమేష్ లు తెలిపారు.

## అసువులబాసిన మాలమృత వీరులకు నివాళులు అర్పించిన జె ఎసి



ప్రజాభూమి అమలాపురం

డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం స్థానిక గడియార స్తంభం సెంటర్లో మాల మహానాడు జేఏసీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడి అసువులు బాసిన మాల మృత వీరులకు సోమవారం నివాళులు అర్పించారు. ఎస్సీ వర్గీకరణకువ్యతిరేకంగా పోరాడి 28సంవత్సరాల అవ్వడం తో అమర వీరులకు అమలాపురం మాల మహానాడు జేఏసీ ఘనంగా నివాళులు అర్పించింది.అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తప్పుడు లెక్కలతో ఎస్సీ వర్గీకరణ చేసి మాలలకు తీవ్ర అన్యాయాన్ని చేసిందంటూ నిరసన చేపట్టి కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్య క్రమంలో అమలాపురం మాల మహనాడు నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి 4 వేగవంతం చేయాలి కలెక్టర్ మహేష్ కుమార్



ప్రజాభూమి అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన పి 4 లక్ష్యాలను నిర్దేశిత కాల వ్యవధిలో చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆర్డీవోలను ఆదే శించారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో పి 4 ద్వారా మార్గదర్శ కులకు బంగారు కుటుంబాలను దత్తత నిచ్చే ప్రక్రియ అంద రికీ ఇండ్లు, రీ సర్వే, రహ దారి భద్రత చర్యల్లో భాగంగా రోడ్లు జంక్షన్లు విస్తరణ వాడపల్లి ఏడు వారాల వెంకటేశ్వర స్వామి వారి భక్తులకు సౌకర్యాలు కల్పన ఖరీఫ్ సీజన్ కు కొరత లేకుండా ఎరువుల సరఫరా అంశాలపై సమీక్షిం చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి 4 వేగవంతం చేసి బంగారు కుటుంబాల అవసరాలను తీర్చేందుకు చర్యలు గైకొనా లన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స మాజంలో ఆర్థిక అస మానతలను తొలగించాలని చేపట్టిన పి 4 ద్వారా పేదరిక నిర్మూలనకు అందరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచించారు. అందరికీ ఇండ్లు లో భాగంగా నివేశన స్థలాలు ముందుగా అందించాలని ఆదేశించారు.రైతులకు ఎట్టి పరిస్థితు ల్లోనూ ఎరువుల కొరత లేకుండా చూడాలని కృత్రిమ కొరత సృష్టించే ఎరువుల వ్యాపారులను గుర్తించి వారిపై కఠినమైన చర్యలు గైకొనాలన్నారు. జాతీయ రహదారి భద్రతా చర్యల్లో భాగంగా రోడ్ల విస్తరణ జంక్షన్ల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.ఈ కార్యక్ర మంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి, డిఆర్ఓ కే మాధవి, ఆర్డీవోలు పి శ్రీకర్ దేవరకొండ అఖిల తదితరులు పాల్గొన్నారు

## సమస్యల పరిష్కారంలో అర్జీదారుల సంతృప్తి ముఖ్యం

### డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ- పీజీఆర్ఎస్ ద్వారా 30 అర్జీలు స్వీకరణ



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

పీజీఆర్ఎస్ లో అందిన ప్రతి అర్జీపై క్రియాత్మకంగా స్పందించి ప్రభుత్వ పనితీరు పట్ల అర్జీదారులలో నమ్మకాన్ని పెంపొందించాలని డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ సంబంధిత అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను సోమవారం నిర్వహించగా.. మొత్తం 30 అర్జీలు వచ్చాయి. వీటిలో ఇంజనీరింగ్ కి సంబంధించి 20, రెవెన్యూకి సంబంధించి 3, టౌన్ ప్లానింగ్ కి సంబంధించి 5, వార్డు సచివాలయాలకు సంబంధించి రెండు ఉన్నాయి. ప్రతి అర్జీని నాణ్యతతో అర్జీదారుల సంతృప్తి కొలమానంగా పరిష్కార మార్గాలు చూపాలని డిప్యూటీ కమిషనర్ అన్నారు. గడువు దాటడానికి ఆస్కారం లేకుండా సకాలంలోనే అర్జీలను పరిష్కరించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఒకసారి అందిన అర్జీ మరలా పునరావృతం కాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ జి.శైలజవల్లి, సిటీ ప్లానర్ జి.కోటయ్య, ఎస్ఈ(ఇంజనీరింగ్) ఎం.సీహెచ్.కోటేశ్వరరావు, ఎంహెచ్ఓ వినూత్న, మేనేజర్ ఎండి అబ్దుల్ మాలిక్, అన్ని విభాగాల హెచ్ఓడీలు, అధికారులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు పట్ల ముందస్తు జాగ్రత్తలు పాటించాలి.

ప్రజాభూమి, రామచంద్రపురం.



సీజనల్ వ్యాధుల పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకుని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఎన్ మల్లేశ్వరి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అమరావతి ఆఫీస్ నుండి డాక్టర్ ఎన్ మల్లేశ్వరి ,జాయింట్ డైరెక్టర్, సిడిపి, ఐ డి ఎస్ పి ప్రోగ్రాం , మరియు హరి వెంకటేశ్వర్లు హెచ్ఇఒ లు ద్రాక్షారామం లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు . ఈ సందర్భంగా నువ్వు మాట్లాడుతూ హాస్పిటల్ లో నార్మల్ డెలివరీలు జరిగేటట్టు చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధులు రాకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని, ఆగస్టు 12వ తారీఖున జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని 1 నుండి 19 సంవత్సరాల వయసుగల పిల్లలకు అందరికీ అల్బెండజోల్ 400 mg మాత్రలు నమిలి మ్రింగేటట్లు చూడాలన్నారు , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 1726 అంగన్వాడి సెంటర్లలో, 1582 గవర్నమెంట్ స్కూళ్లలో,480 ప్రైవేట్ స్కూళ్లలో, 53టెక్నికల్ నాన్ టెక్నికల్ కళాశాలలో మొత్తము 3,14,930 పిల్లలకు మాత్రలు మ్రింగిస్తున్నామని తెలిపారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల సందర్శించి మధ్యాహ్నం భోజనం, వంటశాలను పరిశీలించినారు. పిల్లలకు రక్తహీనత ను నివారించుటకు అల్బెండజోల్ మాత్రలు ఆవశ్యకత గురించి తెలియజేసారు. అలాగే మండాలమ్మ పేటలో స్కూలు అంగన్వాడి సెంటర్లను సందర్శించారు. ఈకార్యక్రమంలో ద్రాక్షారామ పిహెచ్సి డాక్టర్ రత్నసుధ , జి కమల్ శేషు డివిజనల్ సూపర్వైజర్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాస్ , వీర వేణి సిహెచ్ఓ, సూపర్వైజర్లు జానకమ్మ, వరలక్ష్మి , శ్రీనివాస్ మరియు ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు ఆశాలు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతి సమైక్యతను చాటాలి: కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం




భారత జాతీయ పతాకాన్ని ప్రతి భారతీయుడి ఇంటిపై ఎగుర వేసి దేశభక్తిని, జాతీయ సమైక్యతను చాటాలనీ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పురపాలక సంఘం ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ అభియాన్ ర్యాలీని మున్సిపల్ కార్యాలయం నుండి గడియా రపు స్తంభం వరకు నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశభక్తి ఉద్దేశం తో హర్ ఘర్ తిరంగ కార్యక్రమా న్ని ఈనెల 3 వ తేదీ నుండి 15 వ తేదీ వరకు నిర్వహిస్తు న్నార న్నారు భారతదేశానికి స్వాతం త్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవాలలో భాగం గా కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్ర మాన్ని ప్రారంభించిందన్నారు. దీని ద్వారా ప్రతి పౌరుడిలో దేశం పట్ల ప్రేమ, గౌరవం, దేశభక్తి భావనలను పెంపొందించాల న్నారు. స్థానిక శాసనసభ్యులు అ యితా బత్తుల ఆనందరావు మాట్లాడుతూ జాతీయ జెండా తో మనకున్న సంబంధాన్ని కేవలం అధికారిక కార్యక్రమాలకు మాత్రమే పరిమితం చేయకుం డా, దానిని వ్యక్తిగతమైన, హృ దయ పూర్వకమైన అను బం ధంగా మార్చుకోవాల న్నారు ఈ కార్యక్రమం ద్వారా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రజలు తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి చురుకుగా పాల్గొనే లా ప్రోత్సహించాలన్నారు. దేశభక్తి కలిగి ఉండాలని లక్ష్యంతోనే ప్రతి సంవత్సరం ఈ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ప్రభుత్వ నిర్వహిస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి నిర్మల్ కుమార్, డి ఈ సత్యనారాయణ, తాసిల్దార్ అశోక్ ప్రసాద్, స్థానిక ప్రజా ప్రతినిధులు వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

## రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడలో విలీనం చేయాలి

### మున్సిపల్ తీర్మానం కోరుతూ చైర్ పర్సన్ కి వినతి పత్రం

ప్రజాభూమి,రామచంద్రపురం.



రామచంద్రపురం నియోజవర్గాన్ని కాకినాడ జిల్లాలో విలీనం చేయాలని కోరుతూ రామచంద్రపురం మున్సిపాలిటీ తీర్మానం చేయాలంటూ మాగాపు అమ్మి రాజు తదితరులతో కూడిన న్యాయవాదులు తోపాటు ఇతర నాయకులు ఆధ్వర్యంలో సోమవారంరామచంద్రపురం మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి శ్రీధర్ కు వినతి పత్రం అందించారు . ఇదే కార్యక్రమంలో రామచంద్రపురం మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు అందరూ కూడా రామచంద్రపురం నియోజవర్గం కాకినాడలో కలపాలని తీర్మానానికి కట్టుబడి ఉన్నామని మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు అందరూ ఇప్పటికే తమ మున్సిపల్ బాడీ అంతా ఈ విషయానికి ఆమోదం తెలుపుతున్నామని తీర్మానం కూడా చేయను న్నామని అన్నారు .ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు మాగాపు అమ్మిరాజు దోమ్మ లపాటి సత్యనారాయణ బండి శ్రీనివాసరావు గాలింకి చిట్టిబాబు గుబ్బల శ్రీనివాస్ కలిదిండి కిరణ్ బొమ్ము మోహన్రావుతదితర న్యాయవాదులు పాల్గొన్నార దివ్యాంగుల ఐక్యవేదిక నాయకుడు పలివెల రాజు అమలాపురం వద్దు కాకినాడ ముద్దు అంటూ నినాదాలు చేశారు.

## జాతీయత, దేశ సమగ్రత మనందరి లక్ష్యం కావాలి: రామచంద్రపురం ఆర్డీవో అఖిల

### రామచంద్రపురంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

### పుర వీధులలో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం





ప్రజాభూమి, రామచంద్రపురం.

జాతీయతను దేశ సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని రామచంద్రపురం ఆర్డీవో దేవర కొండకుల కోరారు. ఈ మేరకు సోమవారం రామచంద్రపురం మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. భారీ త్రివర్ణ పతాకాన్ని పట్టణ పురవీధులలో రెపరెపలాడించారు. ఈ ర్యాలీలో రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల, మంత్రి సుభాష్ తండ్రి సత్యం, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు అత్యంత వైభవంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ ర్యాలీ మున్సిపల్ కార్యాలయం నుంచి మెయిన్ రోడ్డు మీదుగా రాజగోపాల్ సెంటర్ వరకు సాగింది. జాతీయ జెండాలు పట్టుకొని నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆర్డీవో అఖిల, సత్యంలు మాట్లాడుతూ ఎంతోమంది మహాను భావుల కృషితో స్వాతంత్రం సిద్ధించిందని అన్నారు. ఈనెల 13, 14,15, తేదీల్లో ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశ ప్రతిష్టను ఇనుమడింప చేయాలన్నారు. యువత దేశభక్తిని పెంపొందించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ రాజు, డి ఈ శ్రీకాంత్, పలువురు ఉద్యోగులు, కూటమి పార్టీ నాయకులు, అధిక సంఖ్యలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వాన్ని చాటుకుంటున్న జనసేన యువనేత నాగేంద్ర. మృతుల కుటుంబాలకు 30 వేలు ఆర్థిక సహాయం

### తల్లి సర్పంచ్ చేతుల మీదుగా అందజేత

ప్రజాభూమి,కాజులూరు.





జనసేన పార్టీ అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయసాధనలో రామచంద్రపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ ఆశీస్సులతో ఆపన్నులకు నేనున్నానంటూ బంధనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమల వేణి సత్యనారాయణ తనయుడు జనసేన యువనేత డాక్టర్ నాగేంద్ర ముందుకు వచ్చి తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ దాతృత్వాన్ని చాటుకుంటున్నారు. ఈ మేరకు నాగేంద్ర కాజులూరు మండలం బంధనంపూడి, మొగల్ పాలెం, తదితర ప్రాంతాల్లో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను పరామర్శించారు. అంతటితో ఆగకుండా ఆ కుటుంబానికి తన వంతు ఏదో చేయాలన్న తపనతో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బంధనపూడి గ్రామానికి చెందిన బంటు శ్రీనివాస్, పులగల సాయి , మొగలి పాలెం గ్రామానికి చెందిన దారా రాజేష్ కుటుం బాలకు ఒక్కొక్కరికి పదివేలు చొప్పున 30,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆయన చేతుల మీదగా అందజేశారు. అలాగే గొల్లపాలెం గ్రామంలో ధనలక్ష్మి పేటకు చెందిన ముర్రే మంగ అనే మహిళకు చేయి విరిగిపోవడంతో విషయం తెలిసిన నాగేంద్ర చలించిపోయి ఆమె పైనే ఆధారపడిన ఆకుటుంబానికి ఆయన తల్లి బంధనపూడి సర్పంచ్ తిరుమలవేణి సత్యనారాయణ చేతుల మీదుగా రెండు నెలలకు సరిపడా నిత్యవసర వస్తువులతో పాటు మరో 10 వేల రూపాయల రొక్కాన్ని అందజేశారు. దీంతో నాగేంద్ర వాస్తవానికి జన సైనికుడు అయినప్పటికీ పార్టీలకతీతంగా ఎవరైనా ఆపదలో ఉన్నారని తెలిసిన వెంటనే స్పందించి తన వంతు ఆర్థిక సహాయం అందజేయడాన్ని నియోజకవర్గంలో ప్రజలు పవన్ ఆశయాలను ఆచరణలో పెడుతున్న యువనేత నాగేంద్రకు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు. అయితే నాగేంద్రకు ఈ దాతృత్వం నిన్న మొన్న తట్టిన ఆలోచన ఎంత మాత్రం కాదు. గత ఐదు ఆరు సంవత్సరాల నుంచి ఆయన ఇదే తరహాలో తనకు తోచిన సహాయాన్ని ఆపన్నులకు అందజేస్తూ తనదైన ముద్ర వేసుకుంటూ ముందుకు కొనసాగించడం అతనికి అతనే సాటి అని చెప్పవచ్చు.

## చర్చికి జనసేన యువనేత నాగేంద్ర ఆర్థిక సహాయం

### ఆర్థిక భారంతో చదువు కోలేని విద్యార్థులను దత్తత తీసుకుంటా.

### ఆపన్నులకు నేనున్నాను అంటూ భరోసా ఇస్తున్న నాగేంద్ర.

ప్రజాభూమి, కాజులూరు.





ఒక చర్చి నిర్మాణం ఆర్థిక భారంతో అసంపూర్తిగా ఉండడంతో విషయం తెలిసిన బంధనపూడి సర్పంచ్ తిరుమల వేణు సత్యనారాయణ తనయుడు జనసేన యువనేత డాక్టర్ దేగల నాగేంద్ర 70 వేల రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించి తన ఉదారతను చాటుకున్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన కాజులూరు మండలం దేగలపేటలో న్యూ సియోను జీవన్ బాపిస్ట్ జూబ్లీ చెర్చి యాజమాన్యం పిలుపు మేరకు వెళ్ళడంతో అక్కడ నిర్మాణంలో ఉన్న చర్చ్ అసంపూర్తిగా ఉండడంతో గమనించి నాగేంద్ర విషయం తెలుసుకున్నారు.వెంటనే స్పందించిన ఆయన చర్చికి ఎంతమంది వస్తున్నారో అందరికీ తలా వెయ్యి రూపాయలు చొప్పున మొత్తం 70 వేల రూపాయలు తన సొంత సొమ్ములు చర్చిలో అందరి తరపున చర్చి నిర్మాణం కోసం ఇవ్వనున్నట్లు ప్రకటించారు.దీంతో నాగేంద్ర దాతృత్వానికి చర్చిలో ఉన్న కాపర్లంతా హర్షం వ్యక్తం చేసి ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ రాజకీయాలు వేరు సేవా కార్యక్రమాలు వేరు, దైవభక్తి అనేది వేరని అన్నారు. సేవ చేసే వారంతా దేవుని మీద భక్తీ ఉండాలనేది లేదని, దైవ భక్తుని రాజకీయమనే ముసుగులో వాడుకునే ఒక నినాదంగానే తాను భావిస్తున్నట్టు పేర్కొన్నారు. తాను జనసైనికునిగా పవన్ కళ్యాణ్ అభిమానిగా నియోజకవర్గ జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ ఆశీస్సులతో జనసేనలో చిన్నపాటి చోటా నేతనేనని నాగేంద్ర పేర్కొన్నారు. తాను జనసేన నాయకుడుని కాదని సేవకుడినే అని బలంగా నమ్ముతున్నట్టు ఆయన పేర్కొన్నారు. తాను జనసేనలో ఒక సేవకుని మాత్రమేనని స్పష్టం చేశారు. అలాగే ఇన్చార్జి చంద్రశేఖర్ ఆశయ సాధనలో పనిచేస్తూ ముందుకు వెళ్తానని నాగేంద్ర ఈసందర్భంగా పేర్కొన్నారు. అలాగే చదువుపై మక్కువ ఉండి మంచి మార్కులు సంపాదిస్తూ ఉంటూ ఆర్థిక స్తోమత లేని కారణంగా ఎవరైనా విద్యార్థులు చదువుకోలేని పరిస్థితిలో ఉంటే వారిని దత్తత తీసుకుని చదివిస్తానని నాగేంద్ర హామీఇచ్చారు. వారు కాళ్లపై వారు నిలబడే వరకు పూర్తిగా తానే భరిస్తానని చెప్పుకొచ్చారు. అలాగే ఇప్పటికే తాను పలు సేవా కార్యక్రమాలు చేశారని సేవా కార్యక్రమాల ద్వారా తాను ఎంతో తృప్తిని పొందుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాగేంద్రన చర్చిలో శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. దీంతో ఆ పన్నులకు నేనున్నానంటూ జనసేన యువనేత నాగేంద్ర భరోసా ఇవ్వడంతో నాగేంద్ర పట్ల పలువురు వర్షం వ్యక్తం చేస్తున్నారు

## జడ్పిటిసి ఉప ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డి విజయం తథ్యం
### వైసీపీ అభ్యర్థికి ప్రజల్లో వ్యతిరేకత - అభివృద్ధి లేకపోవడమే ప్రధాన కారణం
### - టిడిపి సీనియర్ నాయకుడు కొమర వెంకట నరసయ్య



ప్రజా భూమి ఒంటిమిట్ట:

నేడు జరుగనున్న జడ్పిటిసి ఉప ఎన్నికల్లో టిడిపి ఎన్డీఏ కూటమి అభ్యర్థి అడ్డలూరి ముద్దుకృష్ణారెడ్డి విజయం ఖాయమని టిడిపి సీనియర్ నాయకులు, మాజీ స్టేట్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య ధీమా వ్యక్తం చేశారు. స్థానిక హరిత హొటల్‌లో సమావేశం నిర్వహించారు మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతానికి ఐదేళ్లలో ఎటువంటి అభివృద్ధి ఏదీ జరగలేదని విమర్శించారు. “ఇలాంటి పరిస్థితుల్లో వైసీపీ అభ్యర్థికి ఏ హక్కుతో ప్రజల వద్దకు ఓట్లు అడుగుతారు?” అని ప్రశ్నించారు. ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నందున వైసీపీ అభ్యర్థి ఓటమి ఖాయమని స్పష్టం చేశారు ఈ ఉప ఎన్నికల ప్రచారం రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ సమర్థి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో కొనసాగుతుండగా, ముద్దుకృష్ణారెడ్డి కనీసం 4000 ఓట్ల మెజారిటీతో విజయం సాధించనున్నారని నరసయ్య అంచనా వేశారు తెలుగుదేశం హయాంలో అభివృద్ధి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఒంటిమిట్ట కోదండరామాలయాన్ని రాష్ట్ర దేవస్థానంగా గుర్తింపు ఇవ్వడం, తోపాటు తిరుమల తిరుపతి దేవస్థానానికి విలీనం చేయడం జరిగిందని 2014లో శ్రీరామ ఎత్తిపోతల పథకం ద్వారా రూ.34 కోట్లు వెచ్చించి పైప్‌లైన్ వేయించడం ఒంటిమిట్ట చెరువుకు నిరంబించి రైతులను ఈ ప్రాంత ప్రజలను ఆదుకున్నారని అటువంటి అభివృద్ధి కార్యక్రమాలు టిడిపి ప్రభుత్వమే ప్రారంభించిందని గుర్తుచేశారు. ఆగస్టు 15 నుండి రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, త్వరలో రాష్ట్రంలోని ప్రతి మహిళకు 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల లోపు వారికి నెలకు 1500 ఆర్థిక సహాయం అందజేసే కార్యక్రమాన్ని త్వరలో చేపట్టనున్నారని‘సూపర్ సిక్స్’ పథకాల అమలు వంటి కార్యక్రమాల వల్ల ప్రజలు టిడిపి ఎన్డీఏ పట్ల విశ్వాసాన్ని పెంచుకున్నారని వివరించారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పామూరు సుబ్రహ్మణ్యం, మామిళ్ల ఈశ్వరయ్య, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జడ్పిటిసి ఉప ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి నంద్యాల వెంకటేశు
### ఒంటిమిట్ట మండలంలో ప్రజల మద్దతు కోసం అభ్యర్ధన



ప్రజా భూమి ఒంటిమిట్ట:

జడ్పిటిసి ఉప ఎన్నికల పోటీలో ఒంటిమిట్ట మండలానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్, అభివృద్ధి దృక్పథంతో ముందుకు సాగుతున్న స్వతంత్ర అభ్యర్థి నంద్యాల వెంకటేశు బరిలో నిలిచారు. మండల అభివృద్ధిపై విశేష అవగాహన కలిగిన వ్యక్తిగా నంద్యాల వెంకటేశు ఇప్పటికే అనేక సామాజిక కార్యక్రమాల్లో భాగస్వామ్యంగా ఉన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “స్వతంత్ర అభ్యర్థిగా ఫ్లూటు గుర్తుతో బరిలోకి దిగుతున్న నేను ప్రజల ఆకాంక్షలతో కూడిన అభివృద్ధి ప్రణాళికలను తీసుకువస్తాను ఈనెల 12న మంగళవారం జరిగే ఎన్నికల్లో ఫ్లూటు గుర్తుకు ఓటు వేసి, అధిక మెజారిటీతో గెలిపిస్తే %-% మండలంలో ప్రధానంగా నీటి సమస్యలు, రహదారి అభివృద్ధి, పంచాయతీ పథకాలు, విద్యా మరియు వైద్య రంగాల్లో విస్తృతమైన అభివృద్ధిని తీసుకొస్తాను” అని స్పష్టంగా హామీ ఇచ్చారు ఒంటిమిట్ట మండలంలోని పలు పంచాయతీలలో ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుంటూ, స్వచ్ఛమైన అభివృద్ధికి తనే సరైన ప్రతినిధి అంటూ నంద్యాల వెంకటేశు మద్దతు కోరుతున్నారు. రాజకీయ పార్టీ ప్రభావాలకు అతీతంగా ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకున్న ఆయన అభ్యర్థిత్వానికి గ్రామస్తులు సానుకూలంగా స్పందిస్తున్నట్టు తెలిసింది ప్రజలు ఫ్లూటు గుర్తుతో ఓటు వేసి నంద్యాల వెంకటేశును గెలిపించి, ఒంటిమిట్ట మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నది మద్దతుదారుల అభిప్రాయం ఈ ప్రచార కార్యక్రమంలో భారీ సంఖ్యలో మద్దతు దారులు,పాల్గొన్నారు.

## పులివెందుల ఆర్టీసీ డిపో సందర్శించిన జోనల్ చైర్మన్

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల ఆర్టీసీ డిపోను సోమవారం కడప జిల్లా జోనల్ చైర్మన్ పూల నాగరాజు సందర్శించా రు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిఎం రామకృష్ణ, ఆర్టీసీ సూపరెంటెంట్ కుల్లాయప్ప లు అధికారులు, డ్రైవర్లతో కలిసి ఆయనకు ఘన స్వాగతం పలికి పూలమాల, దుశ్శాలవతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయా ణం సౌకర్యం కల్పిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో బస్సులకు సంబంధించిన మెటీరియల్స్ పరిశీ లించడం జరిగిందన్నారు. అనంతరం బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యాలను ఆయన పరిశీలించారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణాన్ని విజయవం తం చేయాలని ఉద్యోగులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి యూనియన్ సభ్యులు, పాల్గొన్నారు.


## ముమ్మరంగా వాహనాల తనిఖీలు
### ఓటర్లను ప్రలోభ పెట్టే వస్తువుల తరలింపుపై పూర్తి స్థాయిలో నిఘా

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల జెడ్పిటిసి ఉప ఎన్నికల్లో భాగంగా సోమవారం పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. 6 చెక్ పోస్టులతో పాటు 3 బార్డర్ చెక్ పోస్ట్ ల వద్ద వాహనాలను అణువ ణువూ క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. నేడు పులివెందుల జెడ్పిటిసి ఉప ఎన్నిక లో భాగంగా జిల్లా ఎస్.పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు సిబ్బంది విస్తృతంగాపలు చెక్ పోస్ట్ ల వద్ద వాహనాలను తనిఖీలు నిర్వహించా రు. ఓటర్లను ప్రలోభ పెట్టే మద్యం, నగదు బంగారం, వెండి, ఓటర్లను ప్రలోభ పెట్టే వస్తువులు తరలింపు పై పూర్తి స్థాయిలో నిఘా పెట్టారు.

## మదర్ థెరిసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ



ప్రజాభూమి పోరుమామిళ్ల :

మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత ఆరు నెలలుగా 20 మంది మహిళలకు మొదటి బ్యాచ్ గాఉచిత టైలరింగ్ సెంటర్ ను నిర్వహించి సోమవారం వారందరికీ కుట్టు మిషన్లు ఫ్రీగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు చిత్తా రవిప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మా సంస్థ తరఫున మీకు సహాయం చేయడం దేవుడు, దాతలు కల్పించిన అవకాశం అని వారి కోసం ప్రార్థన చేయాలని కోరారు. ఈ టైలరింగ్ సెంటర్ ను ఆరు నెలల పాటు సమర్థవంతంగా నడిపిన అడ్మినిస్ట్రేటర్ రోసిలీని, ఇన్స్ట్రక్టర్ పారిజాన్కు ధన్యవాదాలు తెలిపారు. మేనేజింగ్ ట్రస్ట్ చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి మాట్లాడుతూ ఒకటవ తేదీ నుంచి రెండో బ్యాచ్ ప్రారంభిస్తున్నామని ఆరు నెలల తర్వాత వారికి కూడా ఉచితంగా కుట్టుమిషన్లు అందజేస్తామని తెలియజేశారు. ఓ ఎల్ ఎఫ్ ప్రధానోపాధ్యాయురాలు చిత్తా ఆరోగ్య రాణి పుట్టినరోజు పునస్కరించుకొని ట్రైనింగ్ చేసిన వారందరికీ శారీలు పంచి వారి సమక్షంలో కేక్ కట్ చేసి తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రయాన్స్ హాస్పిటల్ డాక్టర్ మౌనిక రెడ్డి, ప్రజ్వాలా రెడ్డి మదర్ థెరెసా ఫౌండేషన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్ లకు చేరిన బ్యాలెట్ బాక్సులు

ప్రజాభూమి, పులివెందుల



నేడు పులివెందుల మండలం పరిధిలోని జడ్పిటిసి ఉప ఎన్నికల్లో భాగంగా 15 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్స్ లను అధికారులు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు పోలీస్ బందోబస్తు మధ్య బ్యాలెట్ బాక్స్ లను తరలించా రు. ఈ సందర్భంగా జరగబోయే ఉప ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 700 మంది పోలీసులను ఏర్పాటు చేశారు. నిన్నటితో ఎన్నికల ప్రచారాలు ముగియడంతో, ఇతర జిల్లాల నుండి, నియోజకవర్గాల నుండి వచ్చిన కొత్త వ్యక్తులను పోలీసులు పులివెందుల మండలం పరిధిలో ఎక్కడ కూడా ఉండకూడదని ఆంక్షలు విధించి ఉన్నవారిని వారి గ్రామాలకు వెళ్ళేటట్టు చేశారు. నేడు జరగబోయే పోలింగ్ వద్ద కొత్త వ్యక్తులు కనబడిన ,దొంగ ఓట్లు వేసేందుకు ప్రయత్నించిన కఠిన శిక్షలు ఉంటాయని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. జరగబోయే ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే పోలింగ్ కేంద్రాలలో సర్వం సిద్ధం చేసినట్టు అధికారులు చెప్తున్నారు. ఓటు వేసే వచ్చే వ్యక్తులు ఓటర్ స్లిప్పు తో పాటు గుర్తిం పు కార్డు రేషన్ కార్డు గాని, ఆధార్ కార్డు గాని, డ్రైవింగ్ లైసెన్స్ కానీ వెంబడి తెచ్చుకోవాలని అధికారులు తెలిపారు. ఓటర్లు ఓట్లు వేసేందుకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా క్యూ పద్ధతిలో వెళ్లేందుకు బార్ గేట్లు కూడా ఏర్పాటు చేశారు అధికారులు. పోలింగ్ కేంద్రాల వద్ద కానీ, చుట్టు పక్కల కానీ గుంపులు గుంపులుగా ఉండరాదని పోలీసులు ఆంక్షలు విధించారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు సంచరించిన, ఎవరికైనా గ్రామ ప్రజలకు అనుమానం వచ్చి కొత్త వ్యక్తులు ఉన్నారని తెలిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిక జారీ చేశారు. పులివెందుల మండలం పరిధిలో ఆరు పంచాయతీల గాను మొత్తం పదివేల 601 మంది ఓటర్లు ఉంటే వీరిలో మహిళలు 5464 మంది ఓటర్లు ఉన్నారు. పురుషులు 5137మంది ఉన్నారు. నేడు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులుపూర్తి ఏర్పాట్లు చేశారు. 14వ తేదీ ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఫలితాలు వెలబడునున్నట్లు ఎన్నికల అధికారులు తెలియజేశారు.

## ఎన్నికల కమిషన్ మొద్దునిద్ర: ఎన్నికల కమిషన్ తక్షణమే ఓటర్స్ స్లిప్పులు పంపిణీ చేయాలి

### టిడిపి నాయకులు డబ్బులు ఇచ్చి ఓటర్ స్లిప్పులు వెనక్కి తీసుకుంటూ గెలిచేందుకు భారీ కుట్ర
### ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

ఎన్నికల కమిషన్ మొద్దు నిద్రలో ఉందని,డబ్బులు పంచుతూ టిడిపి నాయకులు ప్రజల వద్ద నుండి ఓటర్ స్లిప్పులు వెనక్కి తీసుకుంటున్నారని, ఓటర్ స్లిప్పులు వెంటనే ఎన్నికల కమిషన్ పంపిణీ చేయాలని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక భాకరాపురంలోని జగన్ క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిడిపి నాయకులు జెడ్పిటిసి ఉప ఎన్నికల్లో గెలిచేందుకు భారీ కుట్ర పన్నుతున్నారని ఆయన అన్నారు. ఇంతవరకు జరిగిన ఎన్నికలలో ప్రజలు ఓటేసేందుకు ఏ గ్రామంలో ప్రజలు ఆ గ్రామంలోనే ఓటు వేసేందుకు పోలింగ్ బూత్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కానీ టిడిపి కుతంత్రంతో ఈ గ్రామంలోని ప్రజలు పక్క గ్రామంలో ఓటు వేసేందుకు పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేశారన్నారు. ఇది ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. అలాగే కొన్ని గ్రామాలలో టిడిపి నాయకులు డబ్బులు పంచి ఓటర్ స్లిప్పులు వెనక్కి తీసుకెళ్తున్నారు అన్నారు. . ఇప్పటికే నల్లపరెడ్డి పల్లె గ్రామంలో ప్రజలకు డబ్బులు పంచి వారి దగ్గరనుంచి 400 ఓట్ల స్లిప్పులు తీసుకున్నా రన్నారు. ఎర్రిపల్లె గ్రామంలో నాలుగైదు కుటుంబా లు తప్ప మిగిలిన వారి ఓటర్ స్లిప్పులన్నీ టిడిపి నాయకులు తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ఇప్పటికే పోలింగ్ బూత్ లు మారి పరిస్థితి అస్తవ్యస్తంగా మారిందని దానికి తోడు ఓటర్ల దగ్గర స్లిప్పులు తీసుకొని ఓటర్లు ఎక్కడ ఓటు వేయాలో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. తీసుకున్న ఓటర్ల స్లిప్పులతో వారి మనుషులతో దొంగ ఓట్లు అధికారుల సహాయంతో యదేచ్ఛగా వేయించేందుకు పన్నాగాలు పన్నుతున్నారన్నారు. జమ్మలమడుగు,ముద్దనూరు , తాడపత్రి,తదితర ప్రాంతాల నుండి మనుషులను పులివెందులకు పిలిపించుకుని దొంగ ఓట్లు వేసేందుకు భారీ కుట్ర పన్నుతున్నారన్నారు. ఓటర్లు మీ ఓటర్ స్లిప్పులను జాగ్రత్తగా ఉంచుకోవాలని కూటమి నాయకులు కుట్రలు పన్ని మీ స్లిప్పులు దొంగలిస్తున్నారు. మీ ఓటర్ స్లిప్పులు ఎవరికి ఇవ్వాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. వైకాపా నాయకుడు అజ్జు గుట్టు భాస్కర్ రెడ్డి ఇంటి వద్దకు వెళ్లి ఓటర్ స్లిప్పులు వెనక్కి ఇవ్వాలని చెప్పి వాళ్ళ కుమారుని తో వెనక్కి పెట్టుకుని పోవడం జరిగిందన్నారు. ఇప్పటికే ఓట్లు ఒక గ్రామంలోని ఓట్లు మరొక గ్రామంలో పడి తారుమారై అవస్థలు పడుతున్నా రన్నారు. వాళ్ల దగ్గర ఓటర్ స్లిప్పులు లేకుంటే ఎక్కడికి వెళ్లి ఓటు వేస్తారు అన్నారు. పులివెందుల మండలంలో 10 వేల పైచిలుకు సంబంధించిన ఓటరు స్లిప్పులను రాత్రికి రాత్రే ఎన్నికల కమిషన్ పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## పేదలకు భూ పంపిణీ చేయడం లో జాప్యం ఎందుకు..

ప్రజా భూమి పోరుమామిళ్ల :

కాసినయన మండలం నాయునిపల్లె 217,129,130 సర్వే నెంబర్ల లో భూ ఆక్రమనుకు గురి చేసిన ప్రభుత్వ భూమిని మండలం లోని పేదల కు పంపిణీ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి యంబడి పోలయ్య డిమాండ్ చేశారు. కాసినయన మండలంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ వెంకట సుబ్బయ్య తో మాట్లాడుతూ.. పేదలు సాగులో ఉన్న భూములను గత ప్రభుత్వం నాయకులు అక్రమనించారని వారు ఆరోపించారు.అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఆక్రమిత భూములను రెవిన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు..ఈ భూమిని భూమి లేని నిరుపేదలకు పంపిణీ చేయాలని ఇటివల తహశీల్దార్ కార్యాలయం ఎదుట వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యం లో ధర్నా నిర్వహించామని తెలిపారు.. ఈ విషయం పై



అధికారులు చర్యలు తీసుకొని పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.. ప్రజలకు న్యాయం జరగని పక్షాన నిరాహారదీక్ష చేస్తామని హెచ్చరించారు.

## జర్నలిస్టులు ప్రశ్నిస్తే చంపుతారా ?
### చంపుతామన్న వారిపై వెంటనే కేసు నమోదు చేయాలి జర్నలిస్టుల డిమాండ్.

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పేద బడుగు బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్నటువంటి జర్నలిస్టులను చంపుతామని బెదిరిస్తున్నటువంటి కత్తెర గండ్ల పంచాయతీ సర్పంచ్ భర్త చెన్ను పల్లె వెంకట రెడ్డి మరియు భాస్కర్ రెడ్డి లు ఇద్దరు కలిసి పుల్లూరు మహబూబ్ భాషా ను చంపుతామని బెదిరించడం ఎంతవరకు సమంజసమని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులందరూ ఏకమై నరసాపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

దీనిపై వెంటనే పై అధికారులు స్పందించి పుల్లూరు మహబూబ్ భాషా న్యాయం చేసి వారిపైన చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు అంతేకాకుండా పుల్లూరు మహబూబ్ భాషా కత్తెరగండ్ల పంచాయతీలోని చెన్నవరం గ్రామంలో దూదేకుల స్మశాన వాటిక గురించి 1993లో ఎకరా స్థలం దూదేకుల స్మశానానికి గ్రామకంఠంలో కేటాయించారు దానిని ప్రస్తుతం సర్పంచి మరియు వారి బంధుమిత్రులు కలిసి ఆక్రమణ చేసి ప్రస్తుతం 10 సెంట్లు మాత్రమే ఉండేటట్లు చేశారు చంపుతామని ఊరంతా కేకలేస్తూ చెబుతున్నారు అంతేకాకుండా చెన్నకేశవ స్వామి గుడి దగ్గర నుండి శివాలయం గుడి వరకు రోడ్డు పూర్వం ఎప్పుడో విడగొట్టిన రోడ్డును ఇప్పుడు సర్పంచ్ వాళ్ళు వాళ్ళ బంధుమిత్రులు అడ్డుకుంటున్నారు దీనిపైన కూడా వార్త రాశారని అందు వల్ల పులూరు మహబూబ్ భాషా ను చంపుతామని అంతే కాకుండా పంచాయితీ నిధులలో 5000000( అక్షరాల 50 లక్షల రూపాయలు) నిధులు దుర్వినియోగం అయ్యాయని వార్త రాశాడని ప్రతిదానికి ఊరిలో మేము చేసే మోసాలకు అడ్డం వస్తున్నాడు అందువల్ల పుల్లూరు మహబూబ్ భాషా చంపి వేస్తే బాగుంటుందని ఊరు ఊరంతా తిరిగి ప్రచారం చేస్తున్నారు అందువల్ల నిన్నటి దినం అనగా ఆదివారం నరసాపురం స్టేషన్లో పుల్లూరు భాష రక్షణ కోసం లిఖితపూర్వకంగా ఏఎస్ఐ రమణ కు మరియు పోరమామిళ్ళకు వచ్చిన డిఎస్పి రాజేంద్రప్రసాద్ కు వినతి పత్రం ఇచ్చి మహబూబ్ బాషా గోడు వెల్లవించుకోవడం జరిగింది దీనిపై స్పందించి డిఎస్పీ వెంటనే పుల్లూరు భాషకు ప్రొటెక్షన్ కల్పించండి అని ఎస్ఐ కి చెప్పడం జరిగింది కానీ ఇంతవరకు కేసు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు అది ఏమని ఏఎస్ఐ రమణాను ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులందరూ నరసాపురం పోలీస్ స్టేషన్కు పోయి ఆదివారం ఇచ్చిన కంప్లైంటును ఏమి చేశారని అడగగా నా పై ఆఫీసర్లు కు చెప్తానని వాళ్లు ఏ నిర్ణయం తీసుకుంటే అది నా నిర్ణయం అని చెప్పాడు దీనిపైన ఇప్పటికైనా కడప జిల్లా ఎస్పీ స్పందించి పుల్లూరు భాషకు న్యాయం చేస్తారని జర్నలిస్టులందరూ కోరుకుంటున్నారు ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు భాస్కర్, శీను, కమల్, ఓబయ్య , ప్రింట్ మీడియా విలేకరులు సాల్మన్ ,వెంకట్ రెడ్డి, దాదా పీర్, మనోహర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి మరియు వ్యవసాయ కార్మిక సంఘం కాశీనాయన మండలం అధ్యక్షుడు పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నాయకులకు ఓటమి భయం
### టిడిపి గెలుపు ఆపేందుకు కుట్రలు, కుతంత్రాలు
### పులివెందుల ప్రజలకు సంపూర్ణ స్వాతంత్రం:ఆదినారాయణ రెడ్డి




ప్రజాభూమి,పులివెందుల

నేడు జరగనున్న జడ్పీటీసీ ఉప ఎన్నికలలో వైకాపా నాయకులు ఓటమి భయంతో కుట్రలు, కుతంత్రాలు పన్నుతున్నారని జమ్మలమడుగు శాసనసభ్యుడు ఆదినారాయణ రెడ్డి ఆరోపించా రు. సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ జెడ్పిటిసి ఉప ఎన్నికలలో భాగంగా 6 పంచాయితీలకు 15 పోలింగ్ బూత్ ల ను ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దాదాపు 700 మంది పోలీసుల తో శాంతియుతంగా ఎన్నికలు జరుగుతుంటే, వైకాపా నాయకులు మాత్రం ఓటమి భయంతో కుట్రలు పన్నుతున్నారన్నారు. ఈ ఎన్నికల లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు, ఎర్రబల్లె చెరువుకు నీటి సరఫరా, అన్నదాత సుఖీభవ, చీనా రైతులకు న్యాయం, రైతులకు తోట వద్దకు వెళ్లేందుకు రోడ్లు, దీనికి తోడు సంక్షేమ పథకాలు అందించడంతో వైకాపా నుంచి టిడిపి లోకి భారీ చేరికలు జరిగాయన్నారు. అలాగే గ్రామా లలో ఇతల సమస్యలను తెలుసుకొని ముఖ్యమం త్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లామని ఆ సమస్యలను కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని ఐపి రాష్ట్రంగా మార్చారని, చంద్రబాబు రాష్ట్రాన్ని వీఐపీ గా మారుస్తారన్నారు. జగన్ ప్రభుత్వంలో అధికారులు అనేక కేసుల్లో ఇరుక్కొని ఇబ్బందులు గురయ్యారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధిలో ప్రపంచంలో నాలుగవ స్థానంలో ఉందన్నారు. ఈ విషయాలన్నీ ప్రజలకు తెలియజేశామని వారి వద్ద నుంచి సంపూర్ణ మద్దతు ప్రకటించారన్నారు. పులివెందుల ప్రజలకు ఈనెల 15వ తేదీ లోపే సంపూర్ణ స్వాతంత్రం రానందన్నారు. నేడు జరగబోయే జెడ్పిటిసి ఉప ఎన్నిక ధర్మంగా శాంతియుతంగా కలిసికట్టుగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో గెలవబోతుందనిఆయన ధీమా వ్యక్తం చేశారు.

## పౌరసరఫరాల శాఖ మంత్రిని కలిసిన దాసరి రవిశంకర్

ప్రజాభూమి, కడప



రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ని, జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా.దాసరి రవిశంకర్ కలిశారు. సోమవారం రేణిగుంట విమానాశ్రయంలో పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం రైల్వేకోడూరు మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్ ప్రమాణ స్వీకారానికి మంత్రి బయలుదేరి వెళ్లారు. అలాగే తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులు, రైల్వేకోడూరు ఎమ్మెల్యే శ్రీధర్, రాష్ట్ర హస్తకళా నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, కూడా ఛైర్మన్ ముక్కా రూపానందరెడ్డి, బిజెపి అధ్యక్షుడు విశ్వనాథ్ రెడ్డి లతో కలిసి ప్రమాణ స్వీకారోత్సవ సభలో పాల్గొన్నారు. తమ పార్టీ నేత, రాష్ట్రమంత్రి ఈ కార్యక్రమాన్ని రావడం సంతోషంతో పాటు సభకు నిండుదనం చేకూరిందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

# సొసైటీ బ్యాంకు చైర్మన్ గా జవాజి బాధ్యతలు స్వీకరణ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం సొసైటీ బ్యాంకు చైర్మన్గా బాధ్యతలు జవ్వాజి రామానుజులరెడ్డి సోమవారం న బాధ్యతలు స్వీకరించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ద్వారా నియమించబడిన,ఈ పదవికి మార్కాపురం మండల పరిధిలో ఉన్న రైతులకి ప్రభుత్వ నుండి వచ్చే పథకాలను,సేవలను,రైతుల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు..నాపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి కీ ప్రత్యేకమైన కృతజ్ఞతలు అని తెలిపారు..పార్టీకి విధేయుడుగా ఉంటూ పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తారని జవ్వాజి తెలిపారు.

# మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్‌లో ఉద్రిక్తత

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఈ రోజు ఉద్రిక్తత చోటు చేసుకుంది. ముండ్లమూరు హత్యకేసులో మార్కాపురం జిల్లా కోర్టుకు వాయిదా కోసం హాజరవుతున్న ముద్దాయిలపై గుర్తు తెలియని వ్యక్తి కారం చల్లి దాడి చేయ బోయాడు.ఆకస్మికంగా జరిగిన ఈ సంఘ టనతో అక్కడున్న ప్రజలు భయాందోళనకు గురై కేకలు వేయగా, దాడి ప్రయత్నం చేసిన వ్యక్తి వెంటనే బస్సు దిగి పారిపోయాడు. ముద్దాయిలు వెంటనే బస్టాండ్ నుంచి వెళ్లిపోయారని స్థానికులు తెలిపారు.ఈ విషయం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనున్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు. మాధవన్ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవన్ పుట్టినరోజు వేడుకలు పట్టణ బిజెపి అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ మాధవన్ వారి సాధ్యంలో బిజెపి రాష్ట్రంలో బలమైన శక్తిగా మారుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు శాసనాల సరోజిని . బిజెపి నాయకులు కృష్ణారావు సెక్రెటరీ సతీష్ రామకృష్ణ. వ్యవసాయ మార్కెట్ సభ్యులు ప్రవీణ్ కుమార్. రామ్నాథ్ పలువురు బిజెపి నాయకులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

# గిరిజన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

## - టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు దారూ నాయక్

ప్రజాభూమి, వేంపల్లె



కడప జిల్లా లోని గిరిజన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు దారూ నాయక్ తెలిపారు. రెండు రోజులుగా కడప జిల్లాలో టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు దారూ నాయక్ పర్యటించారు. అందులో భాగంగా సోమవారం వేంపల్లె లో ఉన్న జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి ని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి ఆయనను సాదారంగా ఆహ్వానించి శాలువ కప్పి సన్మానించారు. అనంతరం జిల్లా స్థితి గతులను, జిల్లా అభివృద్ధి పైన ఇరువురు చర్చించుకున్నారు. జిల్లాలో జరగనున్న జడ్పీటీసీ ఉప ఎన్నికలపై జయరామిరెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. రెండు రోజుల పాటు జిల్లాలో పర్యటించిన నేపథ్యంలో పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టిడిపి విజయకేతనం ఎగురవేస్తుందని తెలిపారు. జిల్లాలోని గిరిజన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సలహాల అడ్వైజర్ సోములా నాయక్, కడప జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు మేదర రవికుమార్, టిడిపి యువ నాయకులు సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి, జ్యోతి రెడ్డి, ఆదిత్యా రెడ్డి, నంభూరి సుదర్శన్, కంతూరి వెంకటేష్, చంద్రశేఖర్, రాజా నాయక్, హనుమంతు నాయక్, శంకర్ నాయక్, రవి నాయక్, దేవేంద్ర ం పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 38 వినతులు

## కమిషనర్ ఎన్.మౌర్య

ప్రజాభూమి,తిరుపతి

తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 38 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 13 మంది తమ సమస్యలు తెలుపగా, 25 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. కాగా డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి. మునికృష్ణ, కార్పొరేటర్లు నరసింహ ఆచారి, నరేంద్ర, శైలజ లు తమ వార్డుల్లో సమస్యలను పరిష్కరించాలని కోరారు. కనక భూషణ్ లే అవుట్ నందు కుక్కల బెడద ఎక్కువగా ఉందని, గొల్లవాని గుంట లో డ్రైనేజీ కాలువలు ఒక లెవెల్ లేకుండా నిర్మించడంతో వర్షపు నీరు ఆగి పోతున్నాయని, నూతనంగా రోడ్లు ఏర్పాటు చేయాలని, రాయల వారి వీధిలో డ్రైనేజీ బ్లాక్ అవుతోంది పరిష్కరించాలని, వరదరాజ నగర్ మొదట్లో ఉన్న దిమ్మె వద్ద చెత్త వేస్తున్నారు తొలగించాలని, చెట్ల కొమ్మలు తొలగించాలని, గొల్లవాని గుంట లో రోడ్డు ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నారు పరిష్కరించాలని, సుబ్బారెడ్డి నగర్ రెండవ లైన్ లో రోడ్డు మరమ్మత్తులు చేయాలని, జబ్బార్ లే అవుట్ నందు పార్కు ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నారు అడ్డుకోవాలని, బైరాగి పట్టెడ లోని కాలువల్లో మురుగు తొలగించాలని, కేశవాయన గుంటలో నూతన డ్రైనేజీ కాలువలు, రోడ్లు నిర్మించాలని, లక్ష్మీపురం కూడలిలో శంకరంబాడి విగ్రహం కు నిచ్చెన, సుందరీకరణ చేయాలని, రైల్వే స్టేషన్ వద్ద పుట్ పాత్ లు టాక్సీలు, ఆటో లు, వ్యాపారస్థులు ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారు నియంత్రించాలని కోరారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, డీసీపీ ఖాన్, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డి.ఈ.లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.



# పనపాకం పంచాయతీలో ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే పులివర్తి నాని..!

## పనపాకం పంచాయతీలోని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే..

ప్రజాభూమి ,చంద్రగిరి:



మండల పరిధిలోని పన పాకం పంచాయతీలో, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ,ఎమ్మెల్యే పులివర్తి నాని శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన మెగా డీఎస్సీ పై తొలి సంతకం, ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు, ఎన్.టీ.ఆర్ భరోసా పింఛను, యువతకు ఉద్యోగాలు, దీపం పథకం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలతో పాటుగా ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించనున్నరని తెలిపారు. గత ఐదు సంవత్సరాల వైసిపి ప్రభుత్వ పాలనలో జరిగిన తప్పిదాల వలన రాష్ట్రం అధోగతి పాలైంది. స్వార్థ రాజకీయాల కోసం చంద్రగిరి మండలం అభివృద్ధి నోచుకోలేదు. మండలంలోని మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ నైపుణ్య సంస్థ ఆధ్వర్యంలో సుమారు 600 కుట్టు మిషన్లను అందజేయడం, మహిళలకు స్వయం ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. చంద్రగిరి మండలం పరిధిలో అన్నదాత సుఖీభవ పథకంలో 4504 రైతులకు సుమారు 2కోట్ల 94 లక్షల రూపాయలు మంజూరు చేశారన్నారు . పనపాకం పంచాయతీలో సుమారు 90% ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువచేసామన్నారు . కొన్ని అనివార్య కారణాలవలన కొంతమందికి పథకాలు అందలేదు. అందని వారి యొక్క సమస్యను అధికారుల వద్దుకు తీసుకువెళ్లితే సమస్య పరిష్కారం చూపుతారని ఎమ్మెల్యేప్రజలకు తెలిపారు.అనంతరం పనపాకం పంచాయతీలోని సమస్యలను అర్జిల రూపంలో తీసుకొని ... మరికొన్ని సమస్యలు ప్రజలను అడిగి తెలుసు కున్నారు. స్థానిక ప్రజలు తెలిపిన సమస్యలు రేషన్ , ఫించను, ఇంటి పట్టాలు, భూసమస్యలను, పోలీస్ ఔట్ పోస్ట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పనపాకం నుండి అనుపల్లి రోడ్డు, ఆవుల ఆసుపత్రి ప్రధాన సమస్యలుగా గుర్తించి వాటిని త్వరితగతిన పరిష్కరించాల్సిందిగా పై అధికారులకు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే విజయమ్మకు కృతజ్ఞతలు తెలియజేసిన కల్లూరు వెంకట కృష్ణారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల సహకార పరపతి సంఘం చైర్మన్ యరసాల గ్రామానికి చెందిన కల్లూరు వెంకట కృష్ణారెడ్డి నూతనంగా ఎన్నిక కాబడిన సందర్భంగా సోమవారం బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మను మర్యాదపూర్వకంగా కలిసి ఆమెకు శాలువా మెమొంటో తో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి ఇవ్వడం నాకు చాలా సంతోషమని అలాగే పోరుమామిళ్ల మండల రైతులకు అన్నివేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిం చేందుకు కృషి చేస్తాన్నారు. ఇందుకు సహకరించిన బద్వేల్ మాజీ శాసనసభ్యులు విజయమ్మకు, బద్వేల్ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి రితిష్ రెడ్డికి నియోజవర్గ నాయ కులకు కార్యకర్తలకు రుణపడి ఉంటాను అని పేర్కొన్నారు. ఆయనతోపాటు డైరెక్టర్లు రామాయపల్లి గ్రామానికి చెందిన అక్కి రమణ, వెంకటాపురం గ్రామానికి చెందిన కె. సుబ్రహ్మణ్యం. పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్న, పోరు మామిళ్ల తెలుగుదేశం మండల నాయకులు భైరవ ప్రసాద్, సీతా వెంకట సుబ్బయ్య, రామ సుబ్బారావు, ఇమామ్ హుసేన్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెరు కూరి చెన్నరాయుడు, కొండా కృష్ణారెడ్డి, మండల స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాహుల్ ప్రశ్నలకు ఈసీ సమాధానం చెప్పాలి: పీసీసీ సభ్యులు అన్వర్ డిమాండ్

ప్రజాభూమి పోరుమామిళ్ల :




భారతీయ జనతా పార్టీతో కుమ్మక్కై ఓట్ల దొంగతనానికి పాల్పడిన కేంద్ర ఎన్నికల సంఘం లోక్ సభ ప్రతిపక్ష నేత కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ వేసిన ప్రశ్నలకు ఖచ్చితమైన సమాధానం చెప్పాలని పిసిసి సభ్యులు అన్వర్ డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధ , స్వయం ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘం దిగజారుడు వైఖరి భారత రాజ్యాంగానికి తీరని మచ్చ అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇద్దరు కూడా నివసించలేని ఒక ఇంట్లో కర్ణాటకలో ఏకంగా 80 మంది పేరున ఓటర్ లిస్ట్ తయారు చేయడం ఎన్నికల సంఘం దిగజారుడుతనానికి నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు. అదేవిధంగా ఒకే వ్యక్తి రెండు లేదా మూడు రాష్ట్రాలలో ఓటు హక్కును కలిగి ఉండడం భారత ఎన్నికల సంఘానికే అది చెల్లుబాటు అయిందని ఆయన పేర్కొన్నారు ఓట్ల చోరీతో ఏకంగా మూడుసార్లు నెగ్గిన బిజెపి పార్టీ భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. భారత ప్రజాస్వామ్య సూత్రానికి ఇది తూట్లు పొడిచే ప్రక్రియ అని వెంటనే డిజిటల్ ఓటర్ల జాబితా తయారు చేసి భద్రపరచాలని ఈ విషయానికై పోరాడుతున్న కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీకి ప్రతి ఒక్క పౌరుడు మరియు ప్రతి రాజకీయ పార్టీ మద్దతుగా నిలవాలని ఆయన కోరారు.

# విద్యార్థుల్లో చదువుతోపాటు ఆటలు ముఖ్యం

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల మండలం అక్కల్ రెడ్డి పల్లె గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు విద్యనభ్యసించి మంచి స్థాయిలో ఉండగలిగిన సిద్దిపేట లయన్స్ క్లబ్ నెంబర్ దాసరిపల్లి జోజి (మాజీ ఆర్మీ)(జ్యోతి మన వికాస కేంద్రం సిద్దిపేట) మరియు బద్వేల్ ఎంఈఓ ప్రమీల, కాకినాడ ఎంఈఓ దాసరపల్లి దేవిడ్,చాపాడు జడ్పీ హైస్కూల్ పీడీ ఓబయ్య వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు శారీరక మానసిక దృఢత్వానికి ఆటవిడుపు ముఖ్యంగా భావించి ఆట వస్తువు లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గురయ్య , బాల చెన్నయ్య లు మాట్లాడుతూ ఈ పాఠశాలలో ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు జరగాలని ఇటువంటి కార్యక్రమాలకు పూర్వ విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు గ్రామాలలోని ఉద్యోగులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. అదేవిధంగా దాతలు జోజి, దేవిడ్, ప్రమీల, ఓబయ్యలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య బోధనలు ఉన్నాయని గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను గ్రామాల పెద్ద మనుషులు చిన్న మనసులు పిల్లల తల్లిదండ్రులు అభివృద్ధి పరచుకోవాలని ప్రతి ఇంట్లో ఉన్న పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపాలని ప్రభుత్వ సౌకర్యాలను అనుభవించాలని విద్యార్థులు తల్లిదండ్రులకు గుర్తు చేశారు. విద్యార్థినీ విద్యార్థులకు ఆట వస్తువులను బహుకరించిన జోజి, దేవిడ్, ప్రమీల, ఓబయ్య, లకు మరియు నూతనంగా వచ్చి పాఠశాల అభివృద్ధిలో అత్యధికంగా పాటుపడుతున్న ఉపాధ్యాయులకు గ్రామ పెద్దమనుషులు పిల్లల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ సుశీలమ్మ ,వైస్ చైర్మన్ రామయ్యలు గ్రామ పెద్దలు బాలస్వామి, సాల్మన్, బాలకరయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చంద్రగిరిలో కోటి రూపాయలతో "అగ్రికల్చర్ రీజినల్ కోడింగ్ సెంటర్"

## ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమి,చంద్రగిరి




రైతుల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని, చంద్రగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో ప్రతిష్టాత్మకమైన 'అగ్రికల్చర్ రీజినల్ కోడింగ్ సెంటర్' ను రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ. 1 కోటి 4 లక్షల 64 వేల నిధులతో మంజూరు చేసింది. ఈ కేంద్రాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని కి మండల స్థాయి అధికారులు, వ్యవసాయ సిబ్బంది, మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. కోడింగ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. రాయలసీమ జోన్ మొత్తానికి ఎరువులు, పురుగు మందులు, విత్తనాలకు కోడింగ్ విధానాన్ని తొలిసారిగా చంద్రగిరిలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు రైతుల పట్ల ఉన్న దూరదృష్టి కారణంగానే రాయలసీమ జోన్‌కు ఈ కేంద్రాన్ని చంద్రగిరిలో ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే నాని గారు తెలిపారు. గత ఐదేళ్లలో రైతాంగాన్ని గాలికి వదిలేసిన వైసిపి ప్రభుత్వానికి భిన్నంగా, కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అగ్రికల్చర్ రీజినల్ కోడింగ్ సెంటర్ ఈ కేంద్రం ద్వారా పంటల వివరాలు, దిగుబడి అంచనాలు, వాతావరణ సమాచారం, నేల ఆరోగ్య స్థితి వంటి కీలకమైన డేటాను సేకరిస్తారు. అలాగే ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, విత్తనాలు, ఎరువుల పంపిణీ వంటి కార్యక్రమాలను పర్యవేక్షిస్తుంది. పంట నష్టాల అంచనా వేయడంలో, రైతులకు సాంకేతిక సహాయం అందించడంలో కూడా ఈ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుంది. ఈ కేంద్రం ఏర్పాటుతో రాయలసీమలోని రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రభుత్వ సేవలు మరియు మార్కెట్ సమాచారాన్ని సులభంగా పొందే అవకాశం లభిస్తుంది. ఈ కేంద్రం ఏర్పాటుతో చంద్రగిరి నియోజకవర్గం వ్యవసాయ రంగంలో ఒక ముఖ్యమైన కేంద్రంగా మారనుంది. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన కాటమరాజు దేవస్థాన కమిటీ సభ్యులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం సబ్ కలెక్టర్ వారి క్యాంప్ క్లర్క్ సుబ్బారావు కి ఈ వినతి పత్రం అందించిన వారిలో కాటంరాజు దేవస్థానం కమిటీ ప్రధాన కార్యదర్శి బుర్రిచెన్న వెంకటేశ్వర్లు యాదవ్ సీనియర్ బీసీ నాయకులు జాతీయ నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సంఘ కార్యదర్శి పాలెం చెంచయ్య మాజీ సైనికుల సైకో ఉద్యోగుల సంఘం నాయకులు ముర్రిబోయిన చిన్నయ్య బీసీ ఉపాధ్యాయ సంఘం నాయకులు వంకేశ్వరం శ్రీనివాసులు బీసీ రజక సంఘ నాయకులు రాచకొండ శ్రీనివాసులు యాదవ్ సంఘ నాయకులు చింతలపూడి పెద్దిరాజు యాదవ్ బిట్టగాయల సుబ్బయ్య యాదవ్ రాంబాబు ముదిరాజ్ కోటి ముదిరాజ్, వీరా, నాగం రామకృష్ణ పాల్గొన్నారు

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram, Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677